RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 06 మార్చ్ 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:233

## నగరంలోని టోలిచౌకి భవన నిర్మాణంలో ఘోర ప్రమాదం.. నలుగురు మృతి



హైదరాబాద్ మార్చ్ 5 : నగరంలోని టోలిచౌకీలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఏడు అంతస్థుల భవన నిర్మాణంలో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా.. ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో మొత్తం 10 మంది కార్మికులు పని చేస్తున్నట్లు సమాచారం. కార్మికులు ఐదో అంతస్థు నుంచి జారి పడినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్లాస్టరింగ్ పని చేస్తూ.. కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## టోలీచౌకి భవన ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్‌లోని టోలీచౌకి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్తుల భవనంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందడం, మరో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలు కావడం అత్యంత దురదృష్టకరమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.
ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించాల్సిందిగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.
నిర్మాణ ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా అధికారులు పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు.

# రాజ్యసభ ఎన్నికలు నామినేషన్లు దాఖలు చేసిన అభిషేక్ సింగ్వి, వేం నరేందర్ రెడ్డి..





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**
హైదరాబాద్ తెలంగాణ నుంచి రాజ్యసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా మొదటి సెట్ నామినేషన్లు అభిషేక్ సింగ్వి, వేం నరేందర్ రెడ్డి దాఖలు చేసారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.
అంతకుముందు రాజ్యసభ అభ్యర్థులు అభిషేక్ మను సింగ్వి, వేం నరేందర్ రెడ్డి గాంధీభవన్ చేరుకున్నారు.
టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసేందుకు వారు గాంధీభవన్కు వచ్చారు.
ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి స్వాగతం పలికారు.

## యుద్ధం ఎంతకాలం సాగినా వెనక్కి తగ్గేది లేదు : ఇరాన్ జనరల్ కియూమార్స్ హైదరీ



జెరూసలెం మార్చ్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అమెరికా, ఇజ్రాయిల్ కు బుద్ధి చెప్పేవరకు యుద్ధం కొనసాగుతుందని జనరల్ కియూమార్స్ హైదరీ తెలిపారు. యుద్ధం ఎంతకాలం సాగినా వెనక్కి తగ్గేది లేదని అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ పై ఇరాన్ జనరల్ కియూమార్స్ హైదరీ సంచలన వ్యాఖ్యలు చేశారు. యుద్ధనౌక ధ్వసంపై ఇరాన్ తీవ్రంగా హెచ్చరించింది. సముద్రంలో అమెరికా దారుణానికి పాల్పడిందని, దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని, యుద్ధం ఎన్ని రోజులు సాగినా ఇరాన్ కు సమస్య లేదని, తమ లక్ష్యాలను నెరవేరే వరకు యుద్ధాన్ని ఆపమని తెలియజేశారు. శత్రువులు పశ్చాత్తాపడేలా చేసి యుద్ధాన్ని ముగిస్తామని, గతంలో 8 ఏళ్ల యుద్ధాన్ని ఎదుర్కొన్న అనుభవం తమకు ఉందని కియూమార్స్ హైదరీ పేర్కొన్నారు.

## దోచుకోవడానికే రేవంత్ రెడ్డి మూసీ పునరుద్ధరణ పనులు : కేటీఆర్



హైదరాబాద్ మార్చ్ 5 : మూసీపేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.బంగారు పల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు.ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు.

## జీరో పావర్టీ మిషన్ తో పేదల జీవన ప్రమాణాల పెంపు

వార్త 2 లో



ప్రజాబలం

06 మార్చ్ 2026 శుక్రవారం

# సోషల్ మీడియాలో 'అడల్ట్' సెగ..

ప్రస్తుతం సోషల్ మీడియా ప్రపంచాన్ని ఒక కొత్త వైరస్ వణికిస్తోంది. అదే 'అడల్ట్ కంటెంట్'. ఒకప్పుడు సెన్సార్‌షిప్ ఉన్న సినిమాలకో లేదా ప్రత్యేక వెబ్‌సైట్లకో పరిమితమైన ఈ అశ్లీల కంటెంట్.. ఇప్పుడు మన అరచేతిలో ఉండే స్మార్ట్‌ఫోన్ ద్వారా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ ఫీడ్‌లలో యథేచ్ఛగా దర్శనమిస్తోంది. సాధారణంగా సోషల్ మీడియా సంస్థలు అడల్ట్ కంటెంట్‌ను గుర్తించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అల్గారిథమ్‌లను వాడుతుంటాయి. అయితే.. కేటుగాళ్లు అంతకుమించి ఆలోచిస్తున్నారు. ఏఐ అల్గారిథమ్‌లను మోసం చేసేందుకు వీడియోలపై రకరకాల ఫిల్టర్లు వాడటం, అసభ్య పదజాలాన్ని డైరెక్ట్ గా వాడకుండా కోడ్ లాంగ్వేజ్‌ను ఉపయోగించడం చేస్తున్నారు. ఫలితంగా ఈ వీడియోలు ఫిల్టర్లకు చిక్కకుండా నెటిజన్ల ఫీడ్‌లోకి వచ్చేస్తున్నాయి. ఇది నేటి యువత ఆలోచనా ధోరణిని చెడు మార్గం వైపు మళ్లిస్తోందని సామాజిక విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో హీరోయిన్ల డీప్‌ఫేక్ వీడియోలు, ఇతర అసభ్యకర పోస్టుల విషయంలో 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వ్యవహరించిన తీరుపై భారత ప్రభుత్వం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐటీ నిబంధనల ప్రకారం కంటెంట్ నియంత్రణ చేయకపోతే.. ఆ సంస్థకు ఉన్న 'సేఫ్ హార్బర్' రక్షణను తొలగిస్తామని, అవసరమైతే దేశంలో కార్యకలాపాలు నిలిపివేయాల్సి ఉంటుందని హెచ్చరించింది. దీనిపై స్పందించిన ఎక్స్ యాజమాన్యం, ఈ ఏడాది జనవరిలో భారీ ప్రక్షాళన చేపట్టింది. అధికారిక లెక్కల ప్రకారం.. నిబంధనలు ఉల్లంఘించిన 600కు పైగా ఖాతాలను శాశ్వతంగా బ్లాక్ చేయడంతో పాటు, సుమారు 3500కు పైగా అడల్ట్ పోస్టులను తొలగించింది. ఎక్స్ ప్లాట్‌ఫారమ్ ఇటీవల తన పాలసీలో కీలక మార్పులు చేసింది. 'కన్సెన్సువల్ అడల్ట్ కంటెంట్' (పరస్పర అంగీకారంతో కూడిన అశ్లీల కంటెంట్) ను అధికారికంగా అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. అడల్ట్ కంటెంట్ క్రియేటర్ల ద్వారా ప్లాట్‌ఫారమ్‌కు భారీగా యూజర్ ట్రాఫిక్ రావడంతో పాటు సబ్‌స్క్రిప్షన్ ఆదాయం లభిస్తోంది. అందుకే దీనిని పూర్తిగా నిషేధించడానికి ఎక్స్ సిద్ధంగా లేదనడంలో సందేహం లేదు. అయితే.. 18 ఏళ్ల లోపు యువతకు, తమ ప్రొఫైల్‌లో పుట్టిన తేదీ పేర్కొనని వారికి ఈ కంటెంట్ కనిపించకుండా 'ఏజ్ గేటింగ్' అనే సాంకేతికతను అమలు చేస్తోంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి మెటా ప్లాట్‌ఫారమ్‌లు నిబంధనల విషయంలో ఎక్స్ కంటే కఠినంగా ఉన్నాయని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఒక అసభ్యకర అకౌంట్‌ను బ్లాక్ చేస్తే, అదే పేరుతో లేదా వేరే ఐడీతో మరో పది అకౌంట్లు పుట్టుకొస్తున్నాయి. ఇది ఒక సవాలుగా మారింది. టెక్నాలజీ మారుతున్న కొద్దీ అశ్లీలత కొత్త రూపాలు సంతరించుకుంటోంది. కేవలం కంపెనీల సెన్సార్‌షిప్‌పైనే ఆధారపడకుండా, వినియోగదారులు కూడా అవగాహనతో ఉండాలి. అసభ్యకర కంటెంట్‌ను చూసిన వెంటనే రిపోర్ట్ చేయడం, సెట్టింగ్స్‌లో సెన్సిటివ్ కంటెంట్ కంట్రోల్ ఉపయోగించడం ద్వారా కొంతవరకు ఈ ముప్పును అరికట్టవచ్చు. ప్రభుత్వం కూడా ఐటీ చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. సోషల్ మీడియా యాజమాన్యాలు అశ్లీల కంటెంట్‌ను అరికట్టడానికి కేవలం నిబంధనలు విధించడమే కాకుండా, టెక్నాలజీ, హ్యూమన్ వర్కర్ల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలి. మల్టీ-లేయర్డ్ ఏఐ అల్గారిథమ్స్ ద్వారా అప్‌లోడ్ అయ్యే ప్రతి వీడియోను స్కాన్ చేసి, అసభ్యకరంగా ఉంటే ఆటోమేటిక్‌గా రిజెక్ట్ చేయాలి. ముఖ్యంగా ఏఐని మోసం చేసేలా వాడే ఫిల్టర్లు, కోడ్ లాంగ్వేజ్‌లను గుర్తించేలా అల్గారిథమ్‌లను నిరంతరం అప్‌డేట్ చేయాలి. కేంద్రీకృత ఏజ్ వెరిఫికేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి, కేవలం ఆధార్ లేదా అధికారిక గుర్తింపు కార్డుల ద్వారా వయస్సు నిర్ధారణ అయిన వారికే సున్నితమైన కంటెంట్ కనిపించేలా చూడాలి. డీప్‌ఫేక్ కంటెంట్‌ను గుర్తించే వాటర్ మార్కింగ్ టెక్నాలజీని వాడాలి. పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిని డివైస్ లెవల్ బ్యాన్ చేయడం ద్వారా కొత్త అకౌంట్లు తెరవకుండా అడ్డుకోవచ్చు. అలాగే.. యూజర్ల నుండి వచ్చే రిపోర్ట్‌లపై స్పందించడానికి హ్యూమన్ మోడరేషన్ టీమ్‌ను పెంచాలి. ఆదాయం కంటే సామాజిక బాధ్యతకే ప్రాధాన్యతనిస్తూ, అశ్లీల కంటెంట్ ద్వారా వచ్చే అడ్వర్టైజ్‌మెంట్ ఆదాయాన్ని నియంత్రించినప్పుడే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

# టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చేరిన భారత్... బెతెల్ మెరుపు సెంచరీ వృథా

**ముంబై వేదికగా ఇంగ్లండ్ తో జరిగిన సెమీఫైనల్లో భారత్ విజయం**

**మొదట బ్యాటింగ్ చేసి 253 పరుగుల భారీ స్కోరు సాధించిన టీమిండియా**

**భారత్ తరపున సంజు శాంసన్, ఇంగ్లండ్ తరపున బెతెల్ మెరుపు ఇన్నింగ్స్**

**ఆఖరి ఓవర్లో ఉత్కంఠ నడుమ 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి**




ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్లో పరుగుల వరద పారింది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఈ హైస్కోరింగ్ సమరంలో ఇంగ్లండ్ పై భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ లోకి ప్రవేశించింది. ఇంగ్లండ్ బ్యాటర్ జాకబ్ బెతెల్ (105) వీరోచిత సెంచరీతో పోరాడినప్పటికీ, ఆఖరి ఓవర్లో రనౌట్ రూపంలో వెనుతిరగడంతో ఇంగ్లండ్ ఆశలు ఆవిరయ్యాయి.

254 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (5), కెప్టెన్ బట్లర్ (25), హ్యారీ బ్రూక్ (7) త్వరగానే పెవిలియన్ చేరారు. ఈ దశలో జాకబ్ బెతెల్ ఒంటరి పోరాటం చేశాడు. భారత బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 48 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 105 పరుగులు చేసి మ్యాచ్ ను మలుపు తిప్పాడు. అతనికి విల్ జాక్స్ (35) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి దూకుడుతో ఒకానొక దశలో ఇంగ్లండ్ గెలిచేలా కనిపించింది.

అయితే ఆఖరి ఓవర్లో ఇంగ్లండ్ విజయానికి 30 పరుగులు అవసరం కాగా, శివమ్ దూబె బౌలింగ్ కు దిగాడు. మొదటి బంతికే డేంజర్ మ్యాన్ బెతెల్ రనౌట్ కావడంతో మ్యాచ్ భారత్ వైపు తిరిగింది. జోఫ్రా ఆర్చర్ చివర్లో వరుసగా మూడు సిక్సర్లు బాదినప్పటికీ, అప్పటికే ఆలస్యం కావడంతో ఇంగ్లండ్ 246 పరుగులకే పరిమితమైంది. మొత్తమ్మీద ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేసింది. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా 2 వికెట్లు తీయగా, బుమ్రా, అర్ష్‌దీప్, అక్షర్, వరుణ్ తలో వికెట్ పడగొట్టారు.

అంతకుముందు, టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకోగా, భారత బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్ సంజు శాంసన్ ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 42 బంతుల్లోనే 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు గట్టి పునాది వేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ (39), శివమ్ దూబే (43) దూకుడుగా ఆడగా, చివర్లో తిలక్ వర్మ (7 బంతుల్లో 21), హార్దిక్ పాండ్యా (27) మెరుపులతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్ 61 పరుగులు సమర్పించుకోగా, జాక్స్, రషీద్ చెరో రెండు వికెట్లు తీశారు.

ఈ విజయంతో భారత్ టైటిల్ పోరుకు సిద్ధమైంది. టీ20 ప్రపంచకప్ లో టీమిండియా వరుసగా రెండోసారి ఫైనల్ చేరింది. 2024లో టీమిండియా ఛాంపియన్ గా నిలవడం తెలిసిందే. ఇక, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా.... న్యూజిలాండ్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టైటిల్ సమరం మార్చి 8న అహ్మదాబాద్ లో జరగనుంది.

## ఐసీసీ టి20 క్రికెట్ వరల్డ్ కప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరడం పట్ల టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

భారత క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శనతో ఐసీసీ టి20 వరల్డ్ కప్‌లో ఇంగ్లాండ్ పై ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. జట్టు ఆటగాళ్లు పట్టుదలతో, సమష్టిగా ఆడి ఈ ఘనత సాధించడం అభినందనీయమన్నారు. ఫైనల్‌లో కూడా ఇదే ఉత్సాహం, పోరాట పటిమతో ఆడి భారత జట్టు విజయం సాధించి దేశానికి వరల్డ్ కప్‌ను అందించాలని ఆకాంక్షించారు. ఆటగాళ్లకు, కోచింగ్ సిబ్బందికి తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు

# జీరో పావర్టీ మిషన్ తో పేదల జీవన ప్రమాణాల పెంపు

**వివిధ పథకాల అనుసంధానంతో కుటుంబ సాధికారితే లక్ష్యం**

**సెర్ప్, మెప్మా, ఆర్టీజీఎస్ సమన్వయంతో పేదరికంపై సమరం**

**డ్వాక్రా మహిళలకు బంగారు మిత్రలుగా బాధ్యత**

**జీరో పావర్టీ మిషన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష**



అమరావతి, మార్చి 05: రాష్ట్రంలో పేదరికాన్ని సంపూర్ణంగా రూపుమాపి, పేదల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా జీరో పావర్టీ మిషన్ ను సమర్ధవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతిలో సెర్ప్, మెప్మా, ఆర్టీజీఎస్ విభాగాలతో జీరో పావర్టీ మిషన్ కుటుంబ సాధికారితపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీకృత వ్యూహంతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయ సంఘాల సంస్థలు సెర్ప్, మెప్మా, ఆర్టీజీఎస్ వ్యవస్థలను సమన్వయం చేస్తూ జీరో పావర్టీ మిషన్ ను ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎస్ హెచ్ జీలకు సంబంధించి ఈ వ్యవస్థల నెట్వర్క్ ద్వారా 1.3 కోట్ల కుటుంబాల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ అంశంపై వివిధ దేశాలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న అత్యుత్తమ పేదరిక నిర్మూలన విధానాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 2047 స్వర్ణాంధ్ర మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలో జీరో పావర్టీ మిషన్ సమర్ధంగా చేపట్టాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన మిషన్ కు సంబంధించి కేంద్రం అమలు చేస్తున్న నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ ద్వారా వచ్చే ఆర్ధిక సంవత్సరంలో రూ.1100 కోట్లును సమర్ధంగా వినియోగించుకునేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. అటు జాతీయ అర్బన్ లైవ్లీ హుడ్ మిషన్ ద్వారా పట్టణ ప్రాంతాల్లోనూ పేదరిక నిర్మూలన కోసం ప్రణాళికలు చేయాలన్నారు. వీటితో పాటు స్వయం సహాయ సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు స్వయం పేరిట బ్రాండింగ్ ఇచ్చి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబం యూనిట్ గా పథకాలు

ప్రభుత్వ పథకాలు, పీ4 విధానం స్వయం సహాయక సంఘాల సహకారంతో ప్రతి కుటుంబం ఆర్ధికంగా నిలదొక్కుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని మార్గదర్శి - బంగారు కుటుంబం వీదీఖ 10-20 గా పిలవాలని సూచించారు. సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మందిని ఆర్ధికంగా ఎగువన ఉన్న 10 శాతం స్థాయికి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. పేదరికం నుంచి బయటపడిన వారికి ఒక గౌరవ ప్రదమైన పేరును ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల అమలును వ్యక్తిగతంగా కాకుండా ఫ్యామిలీ యూనిట్ గా పరిగణించాలి సీఎం సూచించారు. ఆరోగ్యం, వ్యవసాయం, సంక్షేమ పథకాల ద్వారా ఒక కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో అంచనా వేయాలని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంలో జీరో పావర్టీ మిషన్ మొదటి అడుగు అని ముఖ్యమంత్రి వివరించారు. డ్వాక్రా సభ్యుల సేవలను వినియోగించుకుని అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని, వారిని ఎంఎస్ఎంఈలు గా ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. పేదలను ఆర్ధికంగా బలోపేతం చేయడం ద్వారా స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారం అవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, సెర్ప్ అధికారులు పాల్గొన్నారు.



## మంగళగిరిలో వివాహ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్

మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశమనేని శ్రీ అనిత కుమారుడి వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. మంగళగిరిలోని గోపు గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు నీలేష్, ఐశ్వర్యలకు వివాహ శుభాకాంక్షలు తెలిపి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాల్సిందే

## ప్రముఖ నటి వరలక్ష్మీ శరత్ కుమార్



హైదరాబాద్ మార్చ్ 5 ;హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై ఇటీవల నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు పెద్ద వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో కూడా ఈ అంశంపై తీవ్ర చర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ నటి వరలక్ష్మీ శరత్ కుమార్ తాజాగా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. ఒక వ్యక్తి ఏ దుస్తులు వేసుకోవాలనేది పూర్తిగా వారి వ్యక్తిగత నిర్ణయమని, దానిపై ఇతరులు తీర్పు ఇవ్వడం సరైంది కాదని ఆమె అన్నారు. మీకొక చెల్లి ఉంటే ఆమె షార్ట్ వేసుకుని బయటకు వెళ్తే రేప్ చేయాలని మీకు అనిపిస్తుందా? మహిళల డ్రెస్సింగ్‌ను ఎందుకు తప్పుబడతారు? ఒక అమ్మాయి బ్రా స్ట్రాప్ అనుకోకుండా బయటకు కనిపిస్తే అది పెద్ద తప్పు చేసినట్లుగా లేదా ప్రపంచమే అంతమైపోయినట్లుగా ఎందుకు చూస్తారని ఆమె ప్రశ్నించారు. బ్రా అనేది కేవలం ఒక ఇన్నర్‌వేర్ మాత్రమేనని, అది మహిళలకు సాధారణమైన మరియు అవసరమైన వస్త్రమని ఆమె స్పష్టం చేశారు వరలక్ష్మీ శరత్ కుమార్. మగవారి దుస్తులతో పోల్చుతూ కూడా వరలక్ష్మి ఒక ఉదాహరణ ఇచ్చారు.మగవారు జీన్స్ ప్యాంట్ వేసుకుని వంగినప్పుడు వారి లోదుస్తులు కనిపించడం సాధారణమేనని, కానీ దాన్ని చూసి ఎలాంటి మహిళా వారిపై అఘాయిత్యాలకు పాల్పడదు కదా అని ఆమె అన్నారు. మరి మగవారి విషయంలో అభ్యంతరం లేకపోతే, మహిళల విషయంలో మాత్రమే ఎందుకు విమర్శలు వస్తున్నాయో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. ఈ విధమైన ద్వంద్వ వైఖరి సమాజంలో మారాల్సిన అవసరం ఉందని వరలక్ష్మి స్పష్టం చేశారు. మహిళల దుస్తులను విమర్శించడం కంటే, మనుషుల ఆలోచనలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం అత్యంత ముఖ్యమని, వారి వ్యక్తిగత స్వేచ్ఛను అందరూ గౌరవించాలని ఆమె అన్నారు. ప్రస్తుతం వరలక్ష్మీ శరత్ కుమార్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. కొందరు ఆమె అభిప్రాయాలను సమర్థిస్తుండగా, మరికొందరు భిన్నంగా స్పందిస్తున్నారు. అయితే మహిళల హక్కులు, స్వేచ్ఛలపై ఈ చర్చ మళ్లీ ప్రధాన అంశంగా మారింది.

# ఏఐసీసీ ఓబీసీ విభాగం చైర్మన్

## డా. అనిల్ జైహింద్ యాదవ్ కు ఘన స్వాగతం



హైదరాబాద్ మార్చ్ 5 : ఏఐసిసి ఓబీసీ విభాగం చైర్మన్ డా. అనిల్ జైహింద్ యాదవ్ అధికారిక పర్యటనలో భాగంగా గురువారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొననున్నారు.హైదరాబాద్ విమానాశ్రయంలో ఆయనకు ఓబీసీ నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అల్లా రామకృష్ణ, అధ్యక్షులు -- ఆల్ ఇండియా ఓబీసీ ఇంటెలెక్చువల్ ఫోరం; గౌడ్ కిరణ్ కుమార్, జాతీయ అధ్యక్షులు డా. కేతూరి వెంకటేష్, తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ కన్వీనర్; రాజేష్, తెలంగాణ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్; అలాగే ఓబీసీ నాయకులు మధు బాబు, డా. అరుణ్ కేతన్ తదితరులు ఆయనను ఆహ్వానించారు.ఈ పర్యటనలో భాగంగా డా. అనిల్ జైహింద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ నిర్వహించే పలు కార్యక్రమాలలో పాల్గొనడమే కాకుండా, ఓబీసీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, మేధావులు మరియు వివిధ బీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశమై సామాజిక న్యాయం, ప్రతినిధిత్వం మరియు వెనుకబడిన వర్గాల సాధికారతపై చర్చించనున్నారు.

# నితీశ్ కుమార్ అవకాశవాద రాజకీయాలకు ఇది పరాకాష్ట

## ప్రస్తుత రాజకీయ పరిస్థితికి ఆయనే కారణమని మండిపడ్డ రోహిణి ఆచార్య



పాట్నామార్చ్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీహార్ సీఎం నితీశ్ కుమార్‌పై ఆర్జేడీ మాజీ నాయకురాలు రోహిణి ఆచార్య మండిపడ్డారు. బీజేపీ చేతిలో ఆయన కీలుబొమ్మ అని విమర్శించారు. మిత్రులను మోసం చేసినందుకు తగిన మూల్యం చెల్లించుకున్నారని ఆరోపించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమి ఓటమి నేపథ్యంలో జరిగిన కలహాల వల్ల లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య ఆ పార్టీతోపాటు కుటుంబంతో తెగదెంపులు చేసుకున్నారు.కాగా, నితీశ్ కుమార్ రాజ్యసభకు పోటీ చేయడంపై తాజాగా ఎక్స్ పోస్ట్‌లో ఆమె స్పందించారు. బీజేపీ చేతిలో ఆయన కీలుబొమ్మగా మారారని రోహిణి ఆచార్య విమర్శించారు. రాజకీయ భాగస్వాములను పదే పదే 'ద్రోహం' చేయడం వల్ల కలిగే పరిణామాలను ఆయన ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు.మరోవైపు నితీశ్ కుమార్ పట్ల బీజేపీ చెడుగా ప్రవర్తించిందని, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయమని ఆయనను బలవంతం చేసిందని రోహిణి ఆచార్య ఆరోపించారు. నితీశ్ ప్రస్తుత రాజకీయ పరిస్థితికి ఆయనే కారణమని మండిపడ్డారు. నితీశ్ కుమార్ అవకాశవాద రాజకీయాలకు ఇది పరాకాష్ట అని, తగిన మూల్యం చెల్లించుకున్నారని ఎక్స్ పోస్ట్‌లో ఆమె విమర్శించారు.

# పురాతన వారసత్వ దేవాలయాల పరిరక్షణ, పునరుద్ధరణకు వెంకయ్యనాయుడు పూర్తి మద్దతు



హైదరాబాద్ మార్చి 5 ఆల్ ఇండియా ఓల్డ్ టెంపుల్ రెనవేషన్ ట్రస్ట్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎం. వెంకయ్యనాయుడుతో మర్యాదపూర్వక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, ూ×ూ= చైర్మన్ ఆర్.కె. జైన్, భారతదేశం అంతటా పురాతన వారసత్వ దేవాలయాల పరిరక్షణ, పునరుద్ధరణ మరియు పునరుజ్జీవనానికి అంకితమైన ట్రస్ట్ యొక్క లక్ష్యాలు మరియు లక్ష్యాల గురించి ఆయనకు వివరించారు. 108 చారిత్రాత్మక దేవాలయాలను పునరుద్ధరించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిష్టాత్మక చొరవ అయిన ట్రస్ట్ యొక్క "మిషన్ 108" ప్రాజెక్ట్ గురించి కూడా ఆయన వివరించారు. ఈ మిషన్‌లో భాగంగా, ఇప్పటికే 55 దేవాలయాలను గుర్తించారు – వీటిలో తెలంగాణలోని 30 దేవాలయాలు మరియు ఆంధ్రప్రదేశ్‌లోని 15 దేవాలయాలు ఉన్నాయి, ప్రధానంగా సంబంధిత రాష్ట్ర పురావస్తు శాఖల క్రింద రక్షిత స్మారక చిహ్నాలలో ఉన్నాయి. ఈ దేవాలయాల స్థితి అంచనా మరియు డాక్యుమెంటేషన్ ప్రక్రియ ప్రస్తుతం జరుగుతోంది. భారతదేశ పవిత్ర వారసత్వాన్ని కాపాడటానికి ఆర్.కె. జైన్ మరియు అతని బృందం చేసిన కృషిని వెంకయ్యనాయుడు అభినందించారు. ఈ కార్యక్రమానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు మరియు సాధ్యమైన ప్రతి విధంగా తన పూర్తి మద్దతును హామీ ఇచ్చారు. ఆర్.కె. జైన్ పురాతన తొట్లకొండ బౌద్ధ ప్రదేశంలో ట్రస్ట్ యొక్క ప్రధాన పరిరక్షణ చొరవ గురించి వివరాలను కూడా అందించారు, ఇది నాయుడు నుండి ఆసక్తిని రేకెత్తించింది. ఆయన ఈ ప్రాజెక్ట్ గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు మరియు చేపట్టిన ప్రయత్నాలకు ప్రశంసలు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ సమత, డాక్టర్ రమాదేవి, సీమా జైన్, దినేష్ జైన్, మహేంద్ర జైన్, బాబులాల్ జైన్, జితేందర్ సింగ్ మరియు శ్రీనాథ్ రెడ్డిలతో సహా AIOTRT బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టిసి బస్సులో హాల్ టికెట్ చూపిస్తే.. ఉచితంగా ప్రయాణించవచ్చు



అమరావతి మార్చ్ 5 అంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అక్కడి ఆర్టిసి శుభవార్త అందించింది. ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకూ అక్కడ పదో తరగతి పరీక్షలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆర్టిసి బస్సులో హాల్ టికెట్ చూపిస్తే.. ఉచితంగా ప్రయాణించవచ్చని ఆర్టిసి ప్రకటించింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో విద్యార్థులు ఈ సదుపాయాన్ని పొందవచ్చని పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా 6.42 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పరీక్షలు జరిగే రోజుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించాలని, తగినన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి ఆర్టిసి ఎండి ఆదేశాలు జారీ చేశారు.

# రాజ్యసభలోకి అడుగుపెట్టబోతున్న బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్



న్యూ డిల్లీ మార్చ్5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ) బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ రాజ్యసభలోకి అడుగుపెట్టబోతున్నారు. దీంతో ఆయన సిఎం పదవి నుంచి వైదొలగనున్నారు. గురువారం ఈ విషయాన్ని నితీశ్ ఎక్స్ లో వెల్లడించారు. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేయడానికి ముందు బీహార్ ప్రజలకు నితీశ్ సందేశాన్ని పంపిస్తూ.. తనకు మద్దతు ఇచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకం తనను రెండు దశాబ్దాలకు పైగా రాష్ట్రానికి సేవ చేయడానికి దోహదపడిందని అన్నారు. "రెండు దశాబ్దాలకు పైగా మీరు నిరంతరం నాపై నమ్మకం, మద్దతు ఉంచారు. ఆ విశ్వాసం బలంతోనే మేము బీహార్‌కు, మీ అందరికీ పూర్తి అంకితభావంతో సేవ చేసాం. బీహార్ ఉభయ సభలలో, పార్లమెంటు ఉభయ సభలలో సభ్యుడిని కావాలనే కోరిక నాకు ఉంది. ఆ ఆకాంక్షకు అనుగుణంగా ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిని కావాలని నేను కోరుకుంటున్నాను. మీతో నా బంధం భవిష్యత్తులోనూ కూడా కొనసాగుతుంది. అభివృద్ధి చెందిన బీహార్‌ను నిర్మించడానికి మీతో కలిసి పనిచేయాలనే నా సంకల్పం స్థిరంగా ఉంటుంది. మీకు పూర్తి నిజాయితీతో హామీ ఇస్తున్నాను" అని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఏర్పడే కొత్త ప్రభుత్వానికి తన పూర్తి సహకారం ఉంటుందని నితీశ్ పేర్కొన్నారు. కాగా.. రాజ్యసభకు ఎన్నికైతే, నితీష్ కుమార్ తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో మరో మైలురాయిని అందుకుంటారు. ఆయన గతంలో బీహార్ శాసనసభ, బీహార్ శాసన మండలి, లోక్‌సభ సభ్యుడిగా పనిచేశారు. ఇప్పుడు పార్లమెంటు ఎగువ సభలోకి ప్రవేశిస్తే.. ఆయన బీహార్ శాసనసభ ఉభయ సభలు, పార్లమెంటు ఉభయ సభలలో భాగమైన అరుదైన నాయకులలో ఒకరిగా రికార్డు సృష్టిస్తారు. ఇదిలావుంటే, నితీష్ కుమార్ రాజ్యసభకు వెళ్లితే.. బిహార్ సిఎంగా ఎవరు అన్నదానిపై తీవ్ర చర్చ జరుగుతోంది. జెడి(యు) వర్గాల సమాచారం ప్రకారం.. మార్చి 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికలు వరకు నితీశ్.. ముఖ్యమంత్రిగా కొనసాగుతారని తెలుస్తోంది.

## రాఘవ సంస్థ మైనింగ్ ప్లాంట్ ను సీజ్ చేయాలి

హైదరాబాద్మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్ ప్లాంట్ను సీజ్ చేయాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ డిమాండ్ చేసారు. ఓఆర్ఆర్ కి ఒక కిలోమీటర్ దూరంలో ఉంది. దీనికి ఎలాంటి పర్మిషన్స్ లేవు, 111 జీవో ఉంది.. ఇవన్నీ పెట్టుకుని ఇష్టారాజ్యంగా అక్రమ మైనింగ్ చేస్తున్నారు . ఈ భూమిని వెంటనే దళిత బిడ్డలకు ఇచ్చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

ఇప్పటి వరకి వీళ్ల క్రష్ చేసిన మెటల్ ద్వారా వచ్చిన డబ్బులను ఫైన్ ద్వారా రికవరీ చేయాలి . ఎవరైతే ఈ అక్రమ మైనింగ్ చేస్తున్నారో వాళ్ల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. –

# ఆల్ ఈజ్ వెల్ కోసం తాపత్రయం

గుంటూరు, మార్చి 5 ఒకటే ఎజెండా. ఒకటే లైన్. నో క్లాషెస్. కమ్యూనికేషన్ గ్యాప్స్‌కు ఛాన్సే లేదు. డెసిషన్ ఏదైనా..మ్యాటర్ మరేదైనా కలిసే నిర్ణయం తీసుకుంటాం. కలిసిగట్టుగానే ముందుకెళ్తామంటున్నారు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. కూటమి భాగస్వామ్య పార్టీల రథసారధులుగా కీలకంగా ఉన్న ఇద్దరు టాప్ లీడర్లు..వరుస పెట్టి..నెలలో ఒకటి రెండుసార్లు భేటీ అవుతుండటం సమ్‌థింగ్ స్పెషల్‌గా మారింది. ఆ ఇద్దరు వన్ టు వన్ భేటీ అయ్యారు. కూటమిలో రెండు కీలక పార్టీల అధ్యక్షులు. పైగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశంపై ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో ఇంట్రెస్టింగ్ చర్చ జరుగుతోంది. వరుస పెట్టి భేటీల వెనుక మ్యాటరేంటన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఈ మధ్య రెగ్యులర్‌గా భేటీ అవుతూ పొలిటికల్ హాట్ టాపిక్ అవుతున్నారు. అటు అసెంబ్లీ సమావేశాల్లో కలుసుకుంటున్నారు. మంత్రివర్గ సమావేశాల్లోనే పక్కపక్కనే కూర్చుంటారు. అయినా ఆ ఇద్దరు ప్రత్యేకంగా భేటీ అవుతుండటం కూటమి నేతల్లో, జనాల్లో తెలియని క్యురియాసిటీని పెంచేస్తోంది.బాబు, పవన్ ఇద్దరూ రోజంతా అసెంబ్లీలో కనిపిస్తున్నారు. అటు మంత్రివర్గ భేటీలో కూడా కలిసే ఉంటారు. నెక్స్ట్ డే స్పెషల్‌గా వన్ టు వన్ భేటీ అవుతున్నారు. అలా వన్ టు వన్ భేటీ జరిగిందంటే ఏదో కీలక అంశాలపై డిస్కస్ చేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఈ మధ్యలో జరిగిన రాజకీయ పరిణామాల మీదనే ఈ ఇద్దరు చర్చించి ఉంటారని అంటున్నారు.ఈ మధ్యే బాబు, పవన్ భేటీ జరిగింది. కల్తీ నెయ్యి ఇష్యూతో పాటు..పలు అంశాలపై డిస్కస్ చేశారు. ఆ తర్వాత కూటమి పార్టీల కంబైన్డ్ ప్రెస్‌మీట్ పెట్టి సంకేతాలు ఇవ్వగలిగారు. నెల రోజుల వ్యవధిలోనే మరోసారి బాబు, పవన్ సమావేశం జరిగింది. అది కూడా ఓవైపు అసెంబ్లీ సమావేశాలు నడుస్తుండగా బాబు, పవన్ సమావేశానికి ముందు ఏదో ఒక ఇష్యూ జరుగుతూనే ఉంది. ఆ టాపిక్ మీదే వారి భేటీలో డిస్కషన్ జరిగినట్లు ప్రచారం నడుస్తోంది.ఈ మధ్య ఒంగోలు కూటమి రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది. టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జనసేన నేత, మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మధ్య కోల్డ్‌వార్ మరోసారి రచ్చకెక్కింది. సవాళ్లు, ప్రతి సవాళ్లతో తగ్గేదేలే అంటున్నారు ఆ ఇద్దరు లీడర్లు. సేమ్‌టైమ్ అక్కడక్కడ జనసేన, టీడీపీ యాక్టివిస్టుల మధ్య ఇన్‌సైడ్ వార్ కొనసాగుతోంది. పైస్థాయిలో చంద్రబాబు, పవన్ మధ్య మంచి అండర్ స్టాండింగ్ ఉన్నా..గ్రౌండ్ లెవెల్‌లో ఎక్కడో ఓ చోట క్లాషెస్ రచ్చకెక్కుతుండటం కూటమికి హెడెక్‌గా మారాయి. ఈ ఇంటర్నల్ వార్‌కు ఎప్పటికప్పుడు చెక్ పెట్టేందుకు ప్రయత్నించే క్రమంలోనే చంద్రబాబు, పవన్ భేటీలో కీలక డెసిషన్ తీసుకున్నట్లు చెప్పుకుంటున్నారు.కూటమిలో రెండు పార్టీల క్యాడర్ నుంచి మొదలెట్టి లీడర్ల దాకా అంతా కలసికట్టుగా ఉండాలని టీడీపీ, జనసేన చీఫ్‌లు ఎప్పటికప్పుడు కోరుతూనే ఉన్నారు. ఏ ఇబ్బందులు, సమస్యలు ఉన్నా కూర్చుని సర్దుబాటు చేసుకోవాలని చెబుతున్నారు. అలకలు, అసంతృప్తులు సహజం..వాటిని పెద్దవి చేయకుండా సాఫీగా పరిష్కారం చేసుకోవాలని కూడా సజెస్ట్ చేస్తున్నారు. అయినా కొంత గ్యాప్ అయితే అక్కడక్కడ కొనసాగుతోంది. వాటికి ఎలా చెక్ పెట్టాలనేది టాప్ ప్రయారిటీగా తీసుకోవాలని అనుకుంటున్నారు.ఇప్పటికే అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోవడం..కూటమి పార్టీల మధ్య క్లాషెస్ వైసీపీకి అడ్వాంటేజ్‌గా మారే ప్రమాదం ఉండటంతో వీలైనంత త్వరగా అంతా సెట్‌రైట్ చేయాలని భావిస్తున్నారట. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో జరిగిన భేటీ ఏకంగా రెండు గంటలకు పైగా సాగింది. పాలనాపరమైన అంశాల నుంచి రాజకీయ అంశాల దాకా చర్చకు వచ్చాయని చెబుతున్నారు. ఏపీలో విపక్ష వైసీపీ వ్యవహార శైలి, మండలిలో ఛైర్మన్ తీరు..రాజ్యసభ సీట్లపై కూడా చర్చ జరిగిందని అంటున్నారు.ఏపీలో ఇంకా కొన్ని కీలక నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. తొందరలోనే నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతున్నాయి. వీటిపై కూడా డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. టీడీపీకి రెండు, బీజేపీ, జనసేనకు చెరో రాజ్యసభ సీటు అన్నది ఐదారు నెలలుగా ప్రచారం జరుగుతోంది. ఈ సీట్ల కోసం ఎంతో మంది ఆశావహులు ఉన్నారు. అయితే ఎవరిని నామినేట్ చేయాలన్నది చర్చించి ఉండే అవకాశం ఉంది. ఇక అసెంబ్లీ సెషన్ ఈ నెల 7వ తేదీతో ముగియనుంది. దాంతో ఈ సమావేశాలు ముగిసేలోపు చేపట్టాల్సిన వ్యూహంపై చర్చించారని అంటున్నారుఅయితే లేటెస్ట్‌గా వైసీపీ కాస్త దూకుడు పెంచినట్లు కనిపిస్తోంది. కల్తీ నెయ్యి ఇష్యూలో సిట్ రిపోర్ట్ తర్వాత చాలా మంది లీడర్లు లైమ్ లైట్‌లోకి రావడం..కూటమిపై డైరెక్ట్ అటాక్ చేస్తుండటంతో..మరింత పటిష్టమైన వ్యూహంతో ముందుకెళ్లే ఆలోచన చేస్తోందట కూటమి. ప్రతీ అంశాన్ని రాజకీయంగా పీక్స్‌కు తీసుకెళ్తున్న ఫ్యాన్ పార్టీని ధీటుగా ఎదుర్కోవాలన్నదే చంద్రబాబు, పవన్ డెసిషన్ అంటున్నారు. అయితే చంద్రబాబు, పవన్ ఇద్దరు కీలక శాఖలు చూస్తున్నారు. అవన్నీ నిధులు ఉంటేనే పనిచేయగలిగే శాఖలుఅలాంటి ఇంటర్నల్ అంశాలే కీలకమైనా..ప్రతీసారి ఈ ఇద్దరి భేటీతో అయితే ఇటు కూటమి పార్టీల క్యాడర్‌కు, అటు ప్రజలకు పాజిటివ్ ఇండికేషన్సే వెళ్తున్నాయని చెబుతున్నారు. వారి భేటీ కంటే ముందు జరుగుతున్న రాజకీయ రచ్చ, ప్రజా సమస్యలపై సీఎం, డిప్యూటీ సీఎం భేటీలో ఓ కన్‌క్లూజన్‌కు వస్తున్నారని అంటున్నారు. సేమ్‌టైమ్ కూటమి బలంగా పటిష్టంగా ఉందని మిత్రుల మధ్య సయోధ్య ఉందన్న సందేశం వెళు_ందని చర్చించుకుంటున్నారు.

# ప్రకాశంలో ఫ్యాన్ కు రెక్కలు కరువు

ఒంగోలు, మార్చి5 ఉమ్మడి ప్రకాశం జిల్లా ఒకప్పుడు వైసీపీ కి బలమైన కోటగా గుర్తింపు పొందింది. వరుస ఎన్నికల్లో పార్టీకి గట్టి మద్దతు ఇచ్చిన ఈ జిల్లా 2024 ఎన్నికలలో మాత్రం భిన్నమైన తీర్పు ఇచ్చింది. దీనికి ప్రతిపక్ష ప్రభావం కంటే, పార్టీ అంతర్గత సమస్యలే ప్రధాన కారణమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రేటర్ రాయలసీమ లో హార్డ్ కోర్ ప్రాంతంగా చెప్పుకునే ప్రకాశం జిల్లా ఇప్పుడు వైసీపీకి ఆత్మపరిశీలన అవసరాన్ని గుర్తు చేస్తోంది.2014 ఎన్నికలలో టీడీపీ , బీజేపీ జనసేన కూటమి బలంగా ఉన్నప్పటికీ, వైసీపీ ఐదు అసెంబ్లీ స్థానాలు గెలుచుకుని తన స్థిరతను చాటుకుంది. 2019లో పరిస్థితి మరింత అనుకూలంగా మారి ఎనిమిది స్థానాలు దక్కించుకుంది. అయితే 2024లో పార్టీ కేవలం రెండు సీట్లకే పరిమితమైంది. అంతేకాకుండా ఒంగోలు లోక్‌సభ స్థానాన్ని కూడా కోల్పోయింది. ఈ పరిణామం జిల్లా రాజకీయాల్లో పెద్ద మార్పుకు సంకేతంగా భావిస్తున్నారు.జిల్లాలో బలమైన నాయకత్వం తగ్గిపోవడం కూడా పార్టీకి ప్రతికూలంగా మారిందని అంటున్నారు. ఒంగోలు మాజీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి టీడీపీలో చేరి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అలాగే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ( జనసేనలోకి మారడం పార్టీకి పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ఎన్నికల ముందు పలువురు నేతలు పార్టీని వీడడం వల్ల కేడర్‌లో గందరగోళం ఏర్పడింది.ప్రస్తుతం జిల్లాలో టీడీపీ?జనసేన కూటమి బలంగా ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పది అసెంబ్లీ స్థానాలు ,ఒక ఎంపీ సీటుతో కూటమి ఆధిపత్యం చూపుతోంది. ఈ నేపథ్యంలో వైసీపీకి పునర్వ్యవస్థీకరణ అత్యవసరంగా మారింది. ఓటమి తర్వాత జిల్లా బాధ్యతలను దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి అప్పగించినప్పటికీ, పార్టీని మళ్లీ ఉత్సాహపరిచే స్థాయిలో చైతన్యం రాలేదని కేడర్ అభిప్రాయపడుతోంది.ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్అప్పుడప్పుడు మీడియా సమావేశాలు నిర్వహించినా, కేడర్‌తో ప్రత్యక్ష సంబంధం పెంచే చర్యలు కనిపించడం లేదని అంటున్నారు. జిల్లాలో సీనియర్ నాయకుడిగా ఉన్న రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి కూడా చురుకుదనం చూపడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా పార్టీ కార్యకర్తలు నాయకత్వంపై స్పష్టమైన దిశానిర్దేశం కోరుతున్నారు.ఓటమి జరిగి ఇరవై నెలలు గడుస్తున్నప్పటికీ, జిల్లా స్థాయిలో నిరాశ వాతావరణం కొనసాగుతోందని చెబుతున్నారు. పార్టీని మళ్లీ బలోపేతం చేయాలంటే సమన్వయం, చురుకైన నాయకత్వం , కేడర్‌కు ధైర్యం చెప్పే కార్యక్రమాలు అవసరమని భావిస్తున్నారు. అధినాయకత్వం ప్రకాశం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టకపోతే భవిష్యత్తులో మరింత ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు సూచిస్తున్నాయి.

# జాతీయ రాజకీయాల్లోకి నితీష్

పాట్నా, మార్చి 5, (న్యూస్ పల్స్) బీహార్ రాజకీయాల్లో పెను మార్పు వస్తుందని చర్చ జరుగుతోంది. నితీష్ కుమార్ ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగి రాజ్యసభలోకి ప్రవేశించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఆయన కుమారుడు నిశాంత్ కుమార్ ఉప ముఖ్యమంత్రి అవుతారన్న ప్రచారం జరుగుతోంది. ఈ సందర్భంలో, భారతీయ జనతా పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఒకరు బీహార్ ముఖ్యమంత్రి కావచ్చని తెలుస్తోంది.నిన్నటి వరకు నిశాంత్ కుమార్ రాజ్యసభలో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభిస్తారని వార్తలు వచ్చాయి. రాజ్యసభకు నిశాంత్ పేరు దాదాపుగా ఖరారు అయిందని కూడా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు, జెడియు యాక్టింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా ఢిల్లీ నుండి పాట్నాకు బయలుదేరడంతో, నితీష్ కుమార్ రాజ్యసభకు పోటీ చేస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఢిల్లీ రాజకీయాల వైపు తిరిగి రాజ్యసభ సభ్యుడైతే, బీహార్‌లో ముఖ్యమంత్రి పదవి ఖాళీ అవుతుంది. దీంతో భారతీయ జనతా పార్టీ తన సొంత పార్టీ నేతను ముఖ్యమంత్రిగా నియమించుకునే అవకాశం లభిస్తున్నట్లయింది.ఇదిలావుంటే, బీహార్‌లో ఐదు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. జేడీయూ రెండు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. నితీష్ కుమార్ రాజ్యసభకు ఎన్నికయ్యే అవకాశం ఉందని ఇప్పుడు చర్చ జరుగుతోంది. రేపు జేడీయూ శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఈ ప్రధాన మార్పుపై చర్చించే అవకాశం ఉందని భావిస్తున్నారు. నితీష్ కుమార్ కేంద్రంలో ప్రధాన పాత్ర పోషించడానికి అంగీకరిస్తే, బీహార్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం బీజేపీ బలమైన వాదనను వినిపిస్తుంది. సంఖ్యాపరంగా ఔఆం సంకీర్ణంలో బీజేపీ అతిపెద్ద పార్టీ, ముఖ్యమంత్రి పదవి కోసం బలంగా ఉంది.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అఖండ విజయం సాధించింది. రాష్ట్ర శాసనసభలో 200 సీట్ల మార్కును సునాయాసంగా దాటింది. ఎన్డీయే కూటమి ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను తమ నాయకుడిగా బరిలోకి దిగింది. ఆ వ్యూహం భారీ మెజారిటీతో ఫలించింది. భారతీయ జనతా పార్టీ 89 స్థానాలను గెలుచుకుని రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. దాని కీలక మిత్రపక్షమైన జనతాదళ్ (యునైటెడ్) స్థానాలతో ఆ తర్వాతి స్థానంలో నిలిచింది. ఇది ఎన్డిఎ అధికారాన్ని బలోపేతం చేసింది.కూటమిలోని ఇతర భాగస్వాములు కూడా నిర్ణయాత్మక ఫలితాలను సాధించారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 19 స్థానాలను గెలుచుకుంది. కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తానీ అవామ్ మోర్చా (లౌకిక) ఐదు స్థానాలను గెలుచుకుంది. అదే సమయంలో, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా నాలుగు స్థానాలను గెలుచుకుంది.

## గుద్దుకున్నారు శుభాకాంక్షలు చెప్పుకున్నారు

నిజమాబాద్ హోలీ పండుగ రోజు పిడికిళ్లతో గ్రామస్థులు కొట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లా సాలూర మండలం హున్సా గ్రామంలో వింత ఆచారం పాటిస్తారు. హోలీ రోజున హనుమాన్ ఆలయం వద్ద రోడ్డు మధ్యలో తాడు కట్టి, రెండు వర్గాలుగా విడిపోయి గ్రామస్థులు కొట్టుకున్నారు. ఒక చేత్తో తాడు పట్టుకొని, మరో చేత్తో పిడికిలి బిగించి ఎదుటివారిని కొట్టగా.. ఐదారు నిమిషాల అనంతరం వింత క్రీడ ముగిసింది. తరువాత ఇరువర్గాలు పండుగ శుభాకాంక్షలు చెప్పుకొని వెళ్ళిపోయాయి.

# టిష్యూ ట్రాన్స్ ప్లాంటేషన్చలో ఏపీ టాప్

విజయవాడ మార్చి 5, అవయవాల దానంలో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆరో స్థానంలో నిలిచిందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ రాష్ట్రాల వారీగా అవయవ దానం జాబితా–2025ను ప్రకటించింది. రాష్ట్ర విభజన తరువాత 2015లో ఏర్పాటు అయిన జీవన్ దాన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తెస్తుందన్నారు.ఇటీవల హైకోర్టు ప్రభుత్వాసుపత్రుల్లో అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సల గురించి ఆదేశాలు వెలువరించిన నేపథ్యంలో మంత్రి సత్య కుమార్ వైద్య ఆరోగ్య, జీవన్ దాన్ ట్రస్ట్ అధికారులతో సమీక్ష జరిపారు. అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగే ఆసుపత్రుల సంఖ్య మూడు నుంచి తొమ్మిదికి పెరిగిందన్నారు ఈ జాబితాలో వైజాగ్ కేజీహెచ్, విమ్స్, గుంటూరు జీజీహెచ్, కర్నూలు జీజీహెచ్, తిరుపతి స్విమ్స్, మంగళగిరి ఎయిమ్స్, పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్–తిరుపతి, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పలాస, జీజీహెచ్ విజయవాడ ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు.అలాగే కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, ఒంగోలు, అనంతపురం, వైయస్సార్ కడప, తిరుపతి ఆసుపత్రుల్లో బ్రెయిన్ డెడ్ కేసుల నుంచి అవయవాల తొలగింపు, ఇతర ఆసుపత్రులకు తరలించేందుకు అవసరమైన అనుమతులు ఇచ్చామని జీవన ట్రస్ట్ కోఆర్డినేటర్ రాంబాబు.. మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు పెరిగేలా చూడాలని, పురోగతి కనిపించాలని అధికారులను ఆదేశించారు.విశాఖలోని కేజీహెచ్, విమ్స్, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, కర్నూలు ప్రభుత్వాసుపత్రి ద్వారా ఇప్పటి వరకు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తులు నుంచి ఎనిమిది కిడ్నీలు, ఒక లివర్ మార్పిడి చేయగా రక్తసంబంధీకుల నుంచి 87 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసినట్లు అధికారులు వివరించారు. తాజాగా విజయవాడ శివారులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి గుండెను స్వీకరించి గుండె మార్పిడి విజయవంతంగా పూర్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది రెండు నెలల కాలంలో 18 మంది బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి 64 అవయవాలు స్వీకరించి 64 మంది జీవితాల్లో వెలుగులు నింపారు. ఇది గడిచిన రెండు సంవత్సరాలతో పోల్చుకుంటే గణనీయంగా అవయవ దాన కేసులు పెరుగుతున్నాయి అనటానికి నిదర్శనం అన్నారు మంత్రి సత్యకుమార్. గత ఏడాది మొదటి రెండు నెలల్లో 12 మంది బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి 31 అవయవ దాన మార్పిడి జరిగితే, 2024 లో 10 మంది బ్రెయిన్ డెడ్ వ్యక్తులు నుంచి సహకరించిన 30 అవయవాల మార్పిడి జరిగాయన్నారు.1200 మంది బాధితులకు రాష్ట్ర జీవన్ దాన్ నూతన జీవితాలను ప్రసాదించిందని బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలను స్వీకరించి బాధితులకు అండగా నిలుస్తూ వారి జీవితాలకు కొత్త వెలుగులు నింపిందన్నారు మంత్రి. గత ఏడాది కాలంలోనే 301 మంది బాధితులకు నూతన జీవితాలను ప్రసాదించి సరికొత్త చరిత్రను రాష్ట్ర జీవన్ దాన్ సృష్టించింది అని పేర్కొన్నారు..రాష్ట్రంలో 20–50 ఏళ్ల వయసు మధ్యలో ఎక్కువ మంది అవయవాలు విఫలమై బాధపడుతున్నట్లు రాష్ట్ర జీవన్‌దాన్ ట్రస్ట్ ద్వారా తెలిసిందన్నారు మంత్రి సత్యకుమార్. ట్రస్టులో ఇప్పటి వరకు 5347 మంది పలు అవయవాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోగా.. వారిలో అధికంగా యువకులే ఉండటం ఉన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 0–09 ఏళ్లలోపు పిల్లలు 38 మంది ఉన్నారని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలను స్వీకరించే విధంగా వాళ్లకి గౌరవం కల్పించేడానికి జారీ చేసిన జీవో 95 ద్వారా అవయవ దానం చేసిన వ్యక్తికి ప్రభుత్వ లాంఛనాలతో దహన సంస్కరణలు జరుగుతున్నాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. అలాగే అవయవదాత కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆర్థిక సాయం రూ.లక్ష వరకు పెంచే విషయనీ ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు.

# వైసీపీలో కొత్త నియామాకాలు

కడప, మార్చి 5, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలపడేందుకు చేయని ప్రయత్నం అంటూ లేదు. జగన్మోహన్ రెడ్డి సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. అన్ని సామాజిక వర్గాల నేతలు మోహరిస్తున్నారు. గత కొద్దిరోజులుగా కాపు సామాజిక వర్గం చుట్టూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు తిరుగుతున్నాయి.

మరోవైపు ఎస్సీ సామాజిక వర్గం నేతలతో కూడా జగన్మోహన్ రెడ్డి గట్టిగానే మాట్లాడిస్తున్నారు. ఒకవైపు రాజకీయం చేస్తూనే మరోవైపు రాజకీయంగా బలపడాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అందులో భాగంగా ప్రాంతాలవారీగా పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రతో పాటు గోదావరి జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. అందులో భాగంగా పార్టీలో సీనియర్లకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. తాజాగా రీజినల్ కోఆర్డినేటర్లను నియమించారు.

గతంలో ఉత్తరాంధ్రను ఒక రీజియన్ గా చూసి నియామకాలు చేపట్టేవారు. ఉత్తరాంధ్రలోని ఉమ్మడి మూడు జిల్లాలకు కలిపి ఒక ప్రాంతీయ సమన్వయకర్తను నియమించిన సందర్భాలు ఉన్నాయి. గతంలో ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్తగా విజయసాయిరెడ్డి, వై వి సుబ్బారెడ్డి లాంటివారు వ్యవహరించిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి ఉత్తరాంధ్రను విడగొట్టారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం ఒక రీజియన్ గా చూపి కోఆర్డినేటర్ గా మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడును నియమించారు. మరోవైపు విశాఖ, విజయనగరం రీజియన్ కోఆర్డినేటర్ గా మాజీమంత్రి కురసాల కన్నబాబును, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాను ఒక రీజియన్ గా చేసి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను, ఉమ్మడి పశ్చిమగోదావరి రీజియన్కు మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ను సమన్వయకర్తగా నియమించారు జగన్మోహన్ రెడ్డి. తద్వారా కీలక నేతలందరికీ బాధ్యతలు అప్పగించినట్టు అవుతుంది.గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు రీజియన్లను విభజించి కోఆర్డినేటర్లను నియమించేవారు. ఈ నేపథ్యంలో రకరకాల సమస్యలు వచ్చేవి. ఈసారి అన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ.. అందరి నేతలకు బాధ్యతలు అప్పగించాలన్న ఆలోచన లోకి వచ్చారు జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో కూడా కోఆర్డినేటర్లను నియమిస్తారని తెలుస్తోంది. త్వరలో జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. అంతకంటే ముందే రీజనల్ కోఆర్డినేటర్ల నియామకం పూర్తి చేయాలని భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయన అదే పని మీద ఉన్నారు. మరోవైపు రాష్ట్ర కోఆర్డినేటర్ గా ప్రస్తుతం సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారు. ఆయన స్థానంలో సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు నియమిస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే మున్ముందు పార్టీ నియామకాల విషయంలో జగన్మోహన్ రెడ్డి కఠిన నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తారని ప్రచారం నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# ఏపీ బియ్యం తెలంగాణకు..

ఏలూరు, మార్చి 4, ఏపీలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. నిత్యం ఏదో ఒక చోట రేషన్ బియ్యం పట్టుపడుతూనే ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో విధాలుగా కట్టడి చేసే ప్రయత్నం చేసింది. కానీ అడ్డుకట్ట పడడమే లేదు. ముఖ్యంగా కాకినాడ పోర్టు ద్వారా పెద్ద ఎత్తున రేషన్ బియ్యం తరలిపోతుందన్న ఆరోపణలు నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. అందుకు తగ్గట్టుగానే భారీ షిప్ పై తరలిపోతున్న రేషన్ బియ్యం పట్టుబడింది. అప్పటినుంచి కాకినాడ పోర్ట్ పై ప్రత్యేక నిఘా ఉంది. అయితే ఆ పోర్టుపై రేషన్ బియ్యం తరలింపు ఆగిన రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం రవాణా కొనసాగుతూనే ఉంది.రేషన్ బియ్యం విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలకు దిగుతూ వచ్చింది. తనిఖీలను ముమ్మరం చేసింది. అయినా సరే కట్టడి జరగడం లేదు. కొంతమంది మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కై ఈ దందాకు పాల్పడుతున్నారని స్పష్టమవుతోంది. గ్రామాల్లో కమిషన్ ఏజెంట్లను నియమించుకొని.. ప్రజలు రేషన్ బియ్యం విడిపించిన వెంటనే ఆ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. అదే బియ్యాన్ని కమీషన్ ప్రాతిపదికన మిల్లర్లకు విక్రయిస్తున్నారు. అదే బియ్యం రీ పాలిష్ చేసి లెవీకి పంపుతున్నారు. అదే బియ్యాన్ని మళ్లీ రేషన్ బియ్యం గా మార్చేస్తున్నారు. ఈ దందా కొనసాగుతూనే ఉంది. అయితే తెలంగాణ బియ్యం ఏపీకి.. ఏపీ బియ్యం తెలంగాణకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా తెలంగాణ నుంచి ఏపీకి తరలిస్తున్న బియ్యం నల్గొండ జిల్లాలో పట్టుబడింది.ఇప్పటివరకు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకున్నారు అక్రమార్కులు. కానీ ఇప్పుడు తెలంగాణ నుంచి ఏపీకి బియ్యం తీసుకొచ్చి చలామణి చేస్తున్నారు. సన్న బియ్యం పేరిట విక్రయాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. వినియోగదారులు రేషన్ విడిపించిన వెంటనే వారి నుంచి 15 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. అలా కొనుగోలు చేసినందుకు గాను మధ్య వ్యక్తులకు మిల్లర్లు, వ్యాపారులు కిలో దగ్గర నాలుగు రూపాయలు అందిస్తున్నారు. అదే బియ్యాన్ని ఏపీలో 25 రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అంటే కిలో దగ్గర పది రూపాయలు దోపిడీ కొనసాగుతోందన్నమాట. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడడంతో అసలు విషయం బయటకు వచ్చింది. గత కొద్దిరోజులుగా ఈ దందా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఎక్కడికక్కడే తనిఖీల ద్వారా ఈ రేషన్ బియ్యం రవాణా కు చెక్ పెట్టేందుకు రెండు రాష్ట్రాల అధికారులు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. విస్తృత తనిఖీలు జరుపుతున్నట్లు సమాచారం. మొత్తానికి అయితే బియ్యం రవాణా కట్టడికి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు రంగంలోకి దిగడం విశేషం.

## పెట్రో భారం తప్పదా...

న్యూఢిల్లీ, మార్చి 5, అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడి చేస్తోంటే.. ప్రతిగా ఇరాన్ సైతం అమెరికా స్థావరాలున్న గల్ఫ్ దేశాలపై క్షిపణులతో దాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధిలో రవాణాకు ఆటంకాలు ఏర్పడం వల్ల భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలపైనా ప్రభావం చూపుతుంది. ఈ ప్రభావంతో చమురు ధర పెరుగుతుండటంతోపాటు ఇతర వస్తువుల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది.అమెరికా వెస్ట్ టెక్సస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ధర 3.19 శాతం పెరిగి 67.29డాలర్లకు చేరింది. బ్రెంట్ క్రూడ్ 72.87 డాలర్లకు చేరుకుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ధర బ్యారెల్ కు 100 డాలర్లను తాకుతుందని బార్ క్లేస్ బ్యాంక్ అంచనా వేసింది. ధర ఈ స్థాయికి చేరితే మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధర రూ. 10వరకు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.భారతదేశ ముడి చమురు అవసరాల్లో 88శాతం దిగుమతులే తీరుస్తున్నాయి. మనదేశం రోజుకు 5.5. మిలియన్ బ్యారెళ్ల చమురును వాడుతుంది. ఇందులో రెండు మిలియన్ బ్యారెళ్లు హార్ముజ్ జలసంధి మీదుగానే వస్తోంది. క్రూడ్ ధర ఒక్క డాలర్ పెరిగినా.. ఏటా ప్రభుత్వంపై రూ.13వేల కోట్ల భారం పడుతుంది. గత ఏడాది మన దేశం 160 బిలియన్ డాలర్ల విలువైన క్రూడ్ ను కొనుగోలు చేసింది.ఇంధన ధరల వల్ల ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు కరెంట్ అకౌంట్ లోటు ఎగిసే అవకాశం ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్ వద్ద 76 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. బ్రెంట్ చమురు బ్యారెల్ ధర 77డాలర్లకు చేరువైనా.. దేశీయంగా పెట్రోల్, డీజిల్ రిటెయిల్ ధరలు సమీపకాలంలో పెరగకపోవచ్చునని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే.. హార్ముజ్ జలసంధిలో రవాణా బంద్ అయితే భారత దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగే చాన్స్ ఉందని తెలుస్తోంది.డీజిల్ తో పాటు వంట నూనెలపైనా యుద్ధం ప్రభావం పడుతుంది. 16 మిలియన్ టన్నుల వంట నూనె దిగుమతుల్లో పొద్దుతిరుగుడు పువ్వు నూనెవాటా 20శాతం. రష్యా, యుక్రెయిన్, అర్జెంటీనా నుంచి ఈ దిగుమతులు ఎర్ర సముద్రం అవల నుంచి తీసుకురావాలంటే ఎక్కు వ్యయాలు అవుతాయి. యుద్ధం మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగితే ఎరువుల ధరలుసైతం పెరిగే అవకాశం ఉంది. జూన్ లో ఖరీఫ్ సీజను ప్రారంభం కావడానికి ముందు డీఏపీ, ఎస్ఎస్‌పీ ఎరువుల తయారీలో కీలకమైన సల్ఫర్, సల్ఫ్యూరిక్ యాసిడ్ సరఫరా పై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఏలూరు నగరంలో కార్డన్ అండ్ సెర్చ్



ఏలూరు ఆపరేషన్ "వజ్రప్రహార్"లో భాగంగా ఏలూరులో భారీ స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ను పోలీస్ మరియు ఈగల్ టీమ్ సభ్యులు ఉమ్మడిగా ఏలూరు వై ఎస్ ఆర్, కాలనీ లో నిర్వహించారు. వైఎస్ఆర్ కాలనీ, పోనంగి పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

పోలీస్ శాఖ, ఈగల్ టీమ్ విభాగానికి చెందిన సుమారు 50 మంది సిబ్బంది ఈ ఆపరేషన్లో పాల్గొన్నారు.. గురువారం తెల్లవారుజాము నుండే ఆయా ప్రాంతా లను చుట్టు ముట్టి ప్రతి ఇంటిని మరియు అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

సత్యనారాయణ 1 టౌన్ సిఐ, అశోక్ కుమార్ 2 టౌన్ సిఐ, కోటే శ్వరరావు 3 టౌన్ సిఐ, ఈగల్ టీమ్ ఆర్.ఎస్. ఐ ఉదయ భాస్కర్, నలుగురు నలుగురు సబ్ ఇన్స్పెక్టర్లు , ఈగల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ ఆపరేషన్ సందర్భంగా సరైన పత్రాలు లేని 14 మోటార్ సైకిళ్ల ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ?? గంజాయి నిల్వలు, అక్రమ రవాణా మరి యు ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడే అనుమా నితులపై నిఘా పెంచారు. తనిఖీల అనంతరం అధికారులు స్థానిక ప్రజలతో మాట్లాడి పలు కీలక సూచనలు చేసారు. మత్తు పదార్థాల అనర్థాలు గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల యువత భవి ష్యత్తు నాశనమ వుతుందని, అటువంటి అసాంఘిక కార్యక లాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

# ఖమేనీ కోసం సీఐఏ పక్కాప్లాన్

బాగ్దాద్, మార్చి 5, టెహ్రాన్ నగరం? ఉదయం 8గంటలకు ఆ రోజు కూడా రోజూ లాగానే నడుస్తోంది. కానీ ఓ గంటసేపట్లోనే ఊహకందని విధ్వంసం వాళ్ల కళ్లకు కనిపించింది. ఇజ్రాయెల్‌లోని 1200 మైళ్ల దూరం నుంచి వచ్చిన సూపర్ జెట్లు.. ఆ దేశ సుప్రీం లీడర్ ఖమైనీ భూగర్భ గృహాన్ని కూలచేశాయి. ఆయన్ను ఖతం చేశాయి. మిలటరీ దాడుల చరిత్రలోనే అత్యంత పకడ్బందీగా.. సంక్లిష్టంగా జరిగిన ఈ ఆపరేషన్ డికాపిటేషన్ చేశారు.. డికాపిటేషన్ అంటే శిరచ్ఛేధం. ఇక్కడ చెప్పుకోవాలంటే ఇరాన్‌ను తల లేని మొండెం చేయడమే. ఇరాన్ ఐడెంటిటీ ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమైనీ.. ఆయన్ను పడగొడితే ఇరాన్‌ను పడగొట్టినట్లే. యుద్ధమంటే వారాలు, నెలల తరబడీ సాగనవసరం లేదని నిరూపించిన ఆపరేషన్ ఇది. ఇరానీయన్ సుప్రీం లీడర్ ఖమైనీ బంకర్‌ను బద్ధలకొట్టం వెనుక.. సీఐఏ , మోసాద్ ఏళ్ల తరబడీ సాగించిన ఇంటెలెజెన్స్ ఆపరేషన్ ఉంది. ఇరాన్‌లో కమ్యునికేషన్ వ్యవస్థలను బద్ధలు కొట్టి.. అక్కడి సీసీ కేమెరాలను హ్యాక్ చేసి, తమ మనుషులను ఖమేనీ కోర్ టీమ్‌లోకి పంపించి.. శాటిలైట్ చానళ్లతో ఆనవాళ్లు రాబట్టి.. ఎయిర్ డిఫెన్స్‌ను ఏమార్చి.. 200 ఫైటర్‌జెట్లను పంపించి.. ఇలా చాలా చాలా చేసి.. ఏక్‌దమ్ ఒకేసారి నేలమట్టం చేశారు.అయతుల్లా అలీ ఖమేనీని కొన్నేళ్లుగా వెంటాడుతున్నాయి ఇజ్రాయెల్ గూఢచారులు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను తమ అరచేతిలోకి తెచ్చుకున్నారు. "మాకు టెహ్రాన్ నగరం మా జెరూసలేం అంత బాగా తెలుసు" అని ఒక ఇజ్రాయెల్ గూఢచారి అధికారి వ్యాఖ్యానించడం వెనుక ఉన్న అసలు రహస్యం.. టెహ్రాన్ వీధుల్లోని ట్రాఫిక్ కెమెరాలు . అవును, టెహ్రాన్ నగరంలోని దాదాపు ప్రతి ట్రాఫిక్ కెమెరాను ఇజ్రాయెల్ ఏళ్ల క్రితమే హ్యాక్ చేసింది. ఆ కెమెరాల ద్వారా వచ్చే ప్రతి దృశ్యం ఎన్‌క్రిప్ట్ చేసి మరీ నేరుగా టెల్ అవీవ్‌లోని సర్వర్లకు చేరేది. ఖమేనీ కార్యాలయం ఉన్న పాశ్చర్ స్ట్రీట్ కెమెరాను కూడా ఇజ్రాయెల్ తన ఆధీనంలోకి తీసుకోగలిగిందంటే వాళ్లు ఏ రేంజ్ లో టెహ్రాన్‌లోకి చొచ్చుకుపోయారో అర్థం చేసుకోవచ్చు. ఆ ఒక్క కెమెరా ద్వారా ఖమేనీ కదలికలను పసిగట్టేవారు. బాడీగార్డులు తమ వ్యక్తిగత కార్లను ఎక్కడ పార్క్ చేస్తారు, వారు ఏ సమయంలో విధులకు వస్తారు, వారి దినచర్య ఏమిటి అనేవన్నీ ఇజ్రాయెల్ విశ్లేషకులు కూర్చొని గమనించేవారు. ఇజ్రాయెల్ ఇంటిలెజెన్స్ ఓ సీక్రెట్ అల్గారిథమ్ ను కూడా రూపొందించింది. దీని ఆధారంగా ఖమేనీ భద్రతా సిబ్బంది అడ్రెస్‌లు వారి ఫోన్ నెంబర్లు, ప్రయాణించే మార్గాలతో డేటాబేస్ సిద్ధం అయింది. కొన్ని కోట్ల డేటా పాయింట్లు విశ్లేషించి ఖమేనీ ఎప్పుడు, ఎక్కడ, ఎవరితో సమావేశం కాబోతున్నారో గంటల ముందే పసిగట్టే స్థాయికి మొసాద్ చేరుకుంది. ఇంకోవైపు సీఐఏ తన మనుషులను ఖమేనీ కోర్ గ్రూపులో చేర్చింది. ఆ రోజు.. ఉదయం ఖమేనీ తన మిలటరీ వ్యూహకర్తలు, నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్, రాజకీయ ప్రముఖులతో పాశ్చర్ స్ట్రీట్‌లోని తన నివాసంలో సమావేశం అవుతున్నట్లు ఆ లీడ్ కూడా కన్ఫామ్ చేశారు. మోసాద్ వెంటనే ఖమేనీ ఉన్న పాశ్చర్ స్ట్రీట్ సమీపంలోని 12 మొబైల్ టవర్లనుహ్యాక్ చేసి జామ్ చేసింది. ఎవరైనా ఖమేనీ భద్రతా సిబ్బందికి ఫోన్ చేస్తే అది నిరంతరం బిజీ అని వచ్చేలా చేశారు. దీనివల్ల దాడి జరగబోతోందని ఎవరైనా హెచ్చరించాలనుకున్నా ఆసమాచారం లోపలికి వెళ్లకుండా కట్టడి చేశారు. శనివారం ఉదయం ఖమేనీ తన కార్యాలయంలో సమావేశానికి వస్తున్నట్లు ట్రాఫిక్ కెమెరాలు, సిగ్నల్ ఇంటెలిజెన్స్ ద్వారా నిర్ధారించుకున్న ఇజ్రాయెల్.. ఆపరేషన్ మొదలు పెట్టింది. దీనికి ముడంచెల వ్యూహాన్ని చేపట్టారు. ముందుగా వాళ్ల రాడార్‌లోకి డికాయ్ ఆపరేషన్ చేసి.. వాటిని కన్ఫ్యూజ్ చేశారు. పక్కనే ఉన్న సముద్రంలో నుంచి టామ్‌హాక్ క్షిపణులు వెళ్లి.. ఎయిర్‌డిఫెన్స్ ను నాశనం చేశాయి. అంతే కాదు. రాబోయే ఎయిర్ క్రాఫ్ట్‌లకు ఎయిర్ ఫీల్డ్‌ను క్లియర్ చేసి పెట్టాయి. ఆ తర్వాత ఈ-35, ఈ-22లు , ః2 స్పిరిట్ బాంబర్లు విధ్వంసం చేశాయి. దీనిపై డీటెయిల్డ్ గా ఈ కథనంలో చూడండి. ఇక ఆరోజన టామ్ హాక్‌లు ఎయిర్‌ఫీల్డ్‌ను క్లియర్ చేశాక.. 200 సూపర్‌జెట్లు టెహ్రాన్ మీదకు దూసుకెళ్లాయి. టామ్‌హాక్‌లు మిగిల్చిన పని పూర్తి చేయడం తో పాటు.. మిగిలిన లక్ష్యాలను కూల్చేశాయి. ఈ 200 సూపర్‌జెట్ల మధ్యలో ఓ స్పెషన్ స్క్వాడ్రన్ ఉంది. దాని లక్ష్యం మాత్రం అలీ ఖమైనీ అధికారిక నివాసం బైత్ రెహ్బారీ సముదాయం. ఇది బంకర్ బస్టర్ మ్యూనిషన్లతో రెడీ గా ఉంది. ఈ బంకర్ బస్టర్లు భూమిపైనే కాదు.. భూమిలోపల ఉన్న కాంక్రీట్ బిల్డింగులను కూడా చేధించి లోపలకు వెళ్లాక పేలతాయి. బైత్ రహ్బారీ సాధారణ నివాసం కాదు. ఇది బహుళ స్థాయిల భూగర్భ నిర్మాణం. డికాపిటేషన్ స్ట్రైక్‌లో ప్రధానసూత్రం ? "నాయకత్వం ఒకే చోట ఉన్నప్పుడు దాడి చేయాలి." ఏకంగా 30 మ్యూనిషన్లను ఆ ఇంటిపై వేశారని అంచనా.. ఆ దెబ్బతో ఆ చుట్టుపక్కల చిన్నపాటి భూకంపమే వచ్చింది. ఇరాన్ సుప్రీం లీడర్.. ఆ దేశంలోని ముఖ్యమైన మిలటరీ, రాజకీయ నాయకత్వం భూమి పొరల్లో కలిసిపోయారు. అతను ఆ సమయంలో లెవల్-2 బంకర్‌లో కాకుండా కాస్త పైన ఉన్న బంకర్‌లో ఉండటం కూడా ఇజ్రాయెల్. యుఎస్‌కు కలిసొచ్చింది. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం: ఇప్పటి యుద్ధం కేవలం బాంబుల గురించి కాదు.ఇది డేటా గురించి.. అల్గారిథమ్స్ గురించి.. తక్షణ తీసుకోవలసిన నిర్ణయాల గురించి.. చూశారుగా మోస్సాద్, సీఐఏ ఎంత షార్ప్‌గా ప్లాన్ ఎగ్జిక్యూట్ చేశాయో.. ఓ వెబ్ సిరీస్ తీసేంత మెటీరియల్ ఉంది. త్వరలో ఎలాగో ఇవి డాక్యుమెంటరీలుగా వస్తాయి.

## దమ్మీలుగా మారిన డీసీసీలు

హైదరాబాద్, మార్చి 5,డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల సందర్భంగా చోటు చేసుకున్న ఒక వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శిక్షణ ముగింపు కార్యక్రమం రోజు ఏకంగా 8 మంది మంత్రులు, ఎమ్మెల్యేల తీరుపై డీసీసీ ప్రెసిడెంట్‌లు రాహుల్ గాంధీ ముందు గొంతెత్తడం హాట్ టాపిక్ అవుతోంది. ఈ వ్యవహారాన్ని పార్టీ అగ్రనాయకత్వం సీరియస్‌గా తీసుకుందట. సమస్యను సాల్వ్ చేయాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు బాధ్యతలు అప్పగించారట. ఆ 8 మంది ఎమ్మెల్యేలు ఎవరనేది ఒకవైపు గోప్యంగా ఉంచుతూ..ఈ ఇష్యూను సైలెంట్‌గా సెటిల్ చేయాలని పీసీసీ చీఫ్ ప్రయత్నం చేస్తున్నారట. డీసీసీలు రాసిన ఫిర్యాదు లేఖలు కూడా బయటకు రాకుండా మ్యానేజ్ చేశారట పీసీసీ చీఫ్.ప్రస్తుతం ఉన్న డీసీసీల నియామకం మూడు నెలలు క్రితం జరిగింది. ఉన్న డీసీసీలలో ఎక్కువ మంది కొత్త వారే. దీంతో పలువురు ఎమ్మెల్యేలు డీసీసీ ప్రెసిడెంట్లను లైట్ తీసుకుంటున్నారట. మరోవైపు డీసీసీలను ఫుల్ పవర్ ఫుల్ చేయాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. దీంతో కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు జీర్ణించుకోలేకపోతున్నారట. తాము అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉంటే..డీసీసీల పెత్తనం ఏంటనే ధోరణిలో ఉన్నారట పలువురు ఎమ్మెల్యే, మంత్రులు.ఈ మధ్య మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పార్టీ బీ-ఫామ్‌ల విషయంలో కొన్నిచోట్ల పెద్ద వివాదమే చోటు చేసుకుంది. డీసీసీ అధ్యక్షుల ఇన్వాల్వ్‌మెంట్ లేకుండా ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జ్‌లే టికెట్లు పంచేశారట. డీసీసీల ప్రెసిడెంట్లతో తెల్ల కాగితాల మీద సంతకాలు తీసుకున్నారట. ఇదంతా అవమానకరంగా భావించిన డీసీసీలు..ఇదే విషయాన్ని శిక్షణా తరగతుల సందర్భంగా రాహుల్ ముందు గొంతెత్తారట. పార్టీ అధిష్టానం ఒకవైపు డీసీసీలు ఫుల్ పవర్ ఫుల్ అని చెబుతుంటే..క్షేత్రస్థాయిలో తమ పరిస్థితి పూర్తి డమ్మీగా మారిందని వాపోయారట. తమ సమస్యలను గొంతెత్తేందుకు కోఆర్డినేషన్ ఫోరం ఏర్పాటు చేసుకోవడం కూడా చర్చనీయాంశంగా మారింది. కోఆర్డినేషన్ ఫోరం ఆధ్వర్యంలో తమకు ఎక్కడెక్కడ ఇబ్బందులు ఎదురవుతున్నాయనే విషయాలను స్వయంగా రాహుల్ గాంధీ ముందే గొంతెత్తారట.డీసీసీల ఫిర్యాదుపై రాహుల్ కూడా స్పందించి..సమస్యను పరిష్కరించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదేశించారట. పార్టీ ఫస్ట్..ఆ తర్వాతే ఎవరైనా అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని ఆదేశించారట. దీంతో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రంగంలోకి దిగారు. ఫిర్యాదు చేసిన డీసీసీల పేర్లు గోప్యంగా ఉంచుతున్నా గాంధీ భవన్ సర్కిల్స్‌లో కొందరి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డికి వరంగల్ ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ మధ్య పొసగడం లేదట. ఇక్కడ డీసీసీకి మంత్రికి ఉప్పు-నిప్పులా పరిస్థితి ఉందట.నారాయణపేట్ డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరికి పడటం లేదట. డీసీసీని మంత్రి వాకిటి పరిగణలోకి తీసుకోవడం లేదట. ఇక నల్లగొండ డీసీసీ ప్రెసిడెంట్ పున్నా కైలాష్ నేత, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. మంత్రులే ఈ విధంగా ఉండటంతో..ఎమ్మెల్యేలు కూడా డీసీసీలను చాలా చీప్‌గా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారట. దీంతో అందరూ ఒక ప్లాట్ ఫామ్‌గా డీసీసీల కో-ఆర్డినేషన్ ఫోరం ఏర్పాటు చేసుకొని..తమ హక్కుల కోసమంటూ గళం ఎత్తుతున్నారు.ఈ వ్యవహారం చినికి, చినికి గాలి వానలా మారే ప్రమాదం ఉండటంతో.. దీన్ని మొదట్లోనే సెట్ చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. అందుకే డీసీసీ అధ్యక్షులు, మంత్రులు-ఎమ్మెల్యేల మధ్య ఉన్న అభిప్రాయభేదాలకు చెక్ పెట్టేందుకు పీసీసీ చీఫ్ డిస్కషన్స్ స్టార్ట చేశారట. సాధ్యమైనంత త్వరలో ఫిర్యాదులు వచ్చిన ఎనిమిది మందిని, ఫిర్యాదు చేసిన డీసీసీలతో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి..వివాదానికి ఎండ్ కార్డ్ వేయాలని చూస్తున్నారట. పీసీసీ చీఫ్ చేసే ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి.

# 25 వేల మంది నకిలీ ఉద్యోగులా...

హైదరాబాద్, మార్చి 5, సాధారణంగా దొంగలు పడితే ఇంట్లో సామాన్లు పోతాయి, కానీ మన తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాల్లో దొంగలు పడితే ఏకంగా 'ఉద్యోగాలే' పుట్టుకొచ్చాయి! సినిమాల్లో చూపిస్తే లాజిక్ అడుగుతామని భయపడి డైరెక్టర్లు కూడా టచ్ చేయని ఒక అద్భుతమైన 'సైన్స్ ఫిక్షన్' కథ మన రాష్ట్రంలో ఇన్నేళ్లుగా నిశ్శబ్దంగా నడిచిపోతోంది.రాష్ట్రంలో సుమారు 25 వేల మంది ఉద్యోగులు ఉన్నారట. వీరు ఆఫీసులకు వస్తారు పేపర్ల మీద.. పని చేస్తారు ఫైళ్ల మీద.. జీతాలు కూడా తీసుకుంటారు బ్యాంకు ఖాతాల్లో? కానీ తీరా చూస్తే? వీరికి ఈ భూమి మీద ఉనికిని చాటే 'ఆధార్ కార్డు' ముక్క కూడా లేదు! అంటే వీరు మనుషులా? లేక ఏజెన్సీలు సృష్టించిన 'డిజిటల్ ఆత్మలా?' అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్న.వీరి క్వాలిఫికేషన్ అడ్డదారిలో నడవగలగడం.. అనుభవం ఏంటంటే ఏజెన్సీల జేబులు నింపడంలో ప్రావీణ్యం సంపాదించడం.. గుర్తింపు కార్డు లేదనడం గాలిలో దీపం, కాగితం మీద సంతకాలుచూపించారు.పాపం, ఈ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఎంచక్కా "కంటికి కనిపించని" ఉద్యోగులతో కోట్లు గడిస్తుంటే.. ఈ కాంగ్రెస్ సర్కార్ ఎఈఓూ అనే అస్త్రాన్ని బయటకు తీసింది. "మీ వివరాలన్నీ కంప్యూటర్లో పెట్టండి, నేరుగా జీతాలు ఇస్తాం" అని ప్రభుత్వం అనేసరికి, అప్పటివరకు 'ఘోస్ట్ రైడర్స్' లాగా జీతాలు కొట్టేసిన బ్యాచ్ అంతా ఒక్కసారిగా ఆవిరైపోయారు. ఆధార్ లింక్ అనగానే 25 వేల మంది "మాయా మనుషులు" మాయమైపోయారు."ఏంటి.. నా రాష్ట్రంలో ఆధార్ లేని అపర మేధావులు 25 వేల మందా?" అని సీఎం రేవంత్ రెడ్డి షాక్ తిన్నారు. వెంటనే కలెక్టర్లకు ఆర్డర్ వేశారు. "ఆ ఏజెన్సీల పని పట్టండి, క్రిమినల్ కేసులు పెట్టండి" అని. ఇన్నాళ్లూ 'పీఎఫ్' అంటే 'పర్సనల్ ఫండ్' అనుకుని నొక్కేసిన ఏజెన్సీలకు ఇప్పుడు అసలైన 'పోలీస్ ఫైల్' సినిమా కనిపిస్తోంది.నిరుద్యోగులు ఏళ్ల తరబడి లైబ్రరీల్లో కళ్లు కాయలు కాచేలా చదువుతుంటే, ఇక్కడ కొందరు మహానుభావులు ఏకంగా 'అడ్రస్' లేకుండానే అడ్మినిస్ట్రేషన్ నడిపించేశారు. నిజంగా వీరికి ఆస్కార్ ఇవ్వకపోయినా, కనీసం 'చంచల్‌గూడ' పాస్ ఇవ్వాలని సర్కార్ డిసైడ్ అయ్యింది!

# ఖమ్మంలో కేడీ దంపతులు

ఖమ్మం, మార్చి 5, భార్యాభర్తలిద్దరూ.. ఎల్ఐసీ ఏజెంట్లు.. అందరినీ.. మంచిగా బోల్తా కొట్టించి.. ఎల్ఐసీ కట్టించేవారు.. ఈ క్రమంలోనే.. ఓ భారీ స్కామ్ కు తెరలేపారు.. సినీ ఫక్కీలో భారీ మోసానికి పాల్పడి కోట్లు కొట్టేశారు.

ఈ షాకింగ్ ఘటన భద్రాచలంలో చోటుచేసుకుంది. భార్యాభర్తలైన ఇద్దరు ఏజెంట్లు.. భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయంలో సినీ ఫక్కీలో భారీ మోసానికి పాల్పడి కోట్లు కొట్టేశారు. వివరాల ప్రకారం.. అశ్వాపురం మండలానికి చెందిన అలువాల వెంకటేశ్వర్లు లో జోనల్ క్లబ్ మెంబర్ గా ఉండగా.. అతని భార్య సరస్వతి ఏజెంటుగా పని చేస్తుంది. ఇక వీరిద్దరూ నిరుపేదలు, అమాయకులను ఆసరాగా చేసుకొని అశ్వాపురం సీతారాంపురం, నెల్లిపాక బంజర ప్రాంతాల్లో పాలసీలు కట్టిచ్చారు.. అయితే.. వారు బతికుండగానే 39 మంది నకిలీ మరణ ధృవీకరణ పత్రాలను సృష్టించి.. ఏకంగా రూ. 1.52 కోట్లను కాజేశారు ఈ కేటుగాళు ..బతికున్న వ్యక్తులను చనిపోయినట్లుగా చిత్రీకరించి, గ్రీన్ ఇంకుతో గెజిటెడ్ సంతకాలు పెట్టి, నకిలీ పత్రాలతో క్లెయిమ్‌లు పొందిన ఈ ఘరానా మోసం స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. క్షేత్రస్థాయిలో విచారణ చేయాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో, ఈ కేటుగాళ్లు సులభంగా కోటిన్నర రూపాయలకు పైగా సొమ్మును డ్రా చేసుకున్నారు.అయితే.. అంతర్గత తనిఖీల్లో ఈ అక్రమాలు బయటపడటంతో భద్రాచలం బ్రాంచ్ మేనేజర్ చక్రవర్తి భద్రాచలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఇంత భారీ మొత్తంలో నగదు పక్కదారి పడుతున్నా ఉన్నతాధికారులు ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.??భద్రాచలం బ్రాంచ్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతుండటంతో పాలసీదారుల్లో ఆందోళన మొదలైంది.? బ్రాంచ్ అధికారుల సహకారం లేకుండా ఇంత పెద్ద మొత్తంలో స్కామ్ జరగడం సాధ్యమేనా?? నకిలీ పత్రాలను వెరిఫై చేయడంలో సిబ్బంది ఎందుకు విఫలమయ్యారు? ?సాధారణ ప్రజలకు క్లెయిమ్ రావాలంటే నెలల తరబడి తిప్పించే అధికారులు, ఈ కేటుగాళ్లకు ఎలా సహకరించారు? ?అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యుల సొమ్ముకు భద్రత కల్పించాల్సిన ప్రభుత్వ సంస్థలో ఇలాంటి ఘరానా మోసాలు చోటుచేసుకోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# స్మార్ట్ ఫోన్ తో జనాభా గణన

హైదరాబాద్, మార్చి 5 భారతదేశ పరిపాలనా చరిత్రలో అత్యంత కీలకమైన జనాభా గణన ప్రక్రియ ఈసారి సరికొత్త రూపు సంతరించుకోబోతోంది. తెలంగాణ ఈ బృహత్తర కార్యక్రమానికి సర్వసన్నద్ధమైంది. దశాబ్దాలుగా కాగితం, కలంతో సాగుతున్న ఈ సంప్రదాయ ప్రక్రియ, ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ అప్లికేషన్ల ద్వారా డిజిటల్ రూపంలోకి మారుతోంది. మే 11 నుంచి జూన్ 9 వరకు జరగనున్న ఈ తొలి దశ గణన కేవలం అంకెలను సేకరించడం మాత్రమే కాదు, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు ఒక దిక్సూచిగా మారనుంది.జనగణనలో భాగంగా మే 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు, కట్టడాల వివరాలను నమోదు చేస్తారు. ప్రభుత్వం నియమించిన గణకులు ప్రతి ఇంటికీ వెళ్లి, ఆ ఇంటి రకం, వసతులు, ఇతర మౌలిక సదుపాయాల వివరాలను సేకరిస్తారు. మారుమూల గిరిజన తండాల నుంచి హైటెక్ సిటీలోని బహుళ అంతస్తుల భవనాల వరకు ఏ ఒక్క కట్టడాన్ని వదలకుండా లెక్కించాలని ప్రభుత్వం కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది.ఈసారి జనగణనలో ప్రధాన ఆకర్షణ డిజిటల్ విధానం. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లోని వివరాలను నేరుగా మొబైల్ యాప్‌లో నమోదు చేస్తారు. దీనివల్ల సమాచారం సేకరించిన వెంటనే సర్వర్‌లోకి చేరుతుంది, తద్వారా గతంలో ఎదురైన డేటా ఎంట్రీ జాప్యం, తప్పులకు ఆస్కారం ఉండదు. ఆధునిక యుగంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం 'సెల్ఫ్-ఎన్యూమరేషన్' పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తోంది. మే 11 కంటే 15 రోజుల ముందు నుంచే పౌరులు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఇది విద్యావంతులు, పట్టణ వాసులకు సమయం ఆదా చేయడమే కాకుండా, గోప్యతను కూడా కాపాడుతుంది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేస్తున్నారు. ఎన్యూమరేటర్లకు యాప్ వాడకంపై, డేటా సెక్యూరిటీపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా భౌగోళిక సరిహద్దులను ముందే ఖరారు చేశారు.జనాభా గణన కేవలం జనాభాను లెక్కించడం మాత్రమే కాదు. ఇది ఒక రాష్ట్ర ఆర్థిక, సామాజిక స్థితిగతులను ప్రతిబింబిస్తుంది. డిజిటల్ డేటా వల్ల రాష్ట్రంలో ఎన్ని పేద కుటుంబాలు ఉన్నాయి, తాగునీరు, గ్యాస్ కనెక్షన్ వంటి సదుపాయాలు ఎంత మందికి అందుతున్నాయి అనే అంశాలపై కచ్చితమైన అంకెలు వస్తాయి. దీనివల్ల సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చు. జనాభా నిష్పత్తిని బట్టి నిధుల కేటాయింపు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల్లో ఈ గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయి. గతంలో ఫలితాలు రావడానికి ఏళ్లు పట్టేది. ఇప్పుడు డిజిటల్ విధానం వల్ల కొద్ది నెలల్లోనే ప్రాథమిక నివేదికలు సిద్ధమయ్యే అవకాశం ఉంది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ డిజిటల్ జనగణన విజయవంతం కావాలంటే పౌరుల సహకారం అత్యంత అవసరం. తప్పుడు సమాచారం ఇవ్వకుండా, గణకులకు సహకరిస్తేనే రాష్ట్ర ప్రగతికి బాటలు పడతాయి. సాంకేతికతను సామాజిక ప్రయోజనం కోసం వాడుతున్న ఈ ప్రక్రియ, తెలంగాణను 'డిజిటల్ గవర్నెన్స్'లో మరో మెట్టు ఎక్కించనుంది.

# తృణమూల్ ఎంపీగా హైదరాబాదీ...

హైదరాబాద్, మార్చి 5, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో మరోసారి తనదైన ముద్ర వేశారు. రాజకీయాలకు అతీతంగా, వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని పార్లమెంటుకు పంపే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈసారి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామిని బరిలోకి దింపారు. ఈ ఎంపిక భారత పార్లమెంటరీ చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి తెరలేపడమే కాకుండా, తెలంగాణ గడ్డ గర్వించదగ్గ మరో మైలురాయిగా నిలవనుంది.మేనకా గురుస్వామి కేవలం సుప్రీంకోర్టులో పేరున్న న్యాయవాది మాత్రమే కాదు, ఆమె మూలాలు తెలంగాణలో ఉన్నాయి. ప్రముఖ ఆర్థికవేత్త, రాజకీయ విశ్లేషకులు మోహన్ గురుస్వామి కుమార్తెగా ఆమెకు మేధోపరమైన వారసత్వం అందింది. ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్ వంటి ప్రపంచ ప్రసిద్ధ విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించిన మేనక, ఐక్యరాజ్యసమితి న్యాయ విభాగంలోనూ సేవలందించారు. అటు అంతర్జాతీయ వేదికలపై, ఇటు దేశ అత్యున్నత న్యాయస్థానంలో సంక్లిష్టమైన కేసులను వాదించి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.మేనకా గురుస్వామి పేరు దేశవ్యాప్తంగా మారుమోగడానికి ప్రధాన కారణం 'సెక్షన్ 377' పై ఆమె చేసిన న్యాయపోరాటం. బ్రిటిష్ కాలం నాటి స్వలింగ సంపర్క వ్యతిరేక చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఆమె వినిపించిన వాదనలు చారిత్రాత్మకమైనవి. ఎల్‌జీబీటీక్యూ వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆమె, వ్యక్తిగతంగా కూడా ఆ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇప్పుడు రాజ్యసభకు ఎన్నికైతే, భారత పార్లమెంటులో అడుగుపెట్టిన తొలి 'ఓపెన్లీ ఎల్‌జీబీటీక్యూ' ఎంపీగా ఆమె రికార్డు సృష్టించనున్నారుఇటీవలి కాలంలో జాతీయ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ కేసులోనూ మేనక తన న్యాయ ప్రతిభను చాటారు. ముఖ్యంగా సిబిఐ వాడిన "సదరన్ గ్రూప్" అనే పదం నిందితులకు ఆపాదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆమె చేసిన న్యాయపోరాటం సత్ఫలితాలను ఇచ్చింది. రాజకీయంగా అత్యంత సున్నితమైన కేసులలో కూడా తలపండిన న్యాయవాదిగా ఆమె తన పట్టును నిరూపించుకున్నారు. గతంలో సాగరికా ఘోష్ వంటి జర్నలిస్టులను రాజ్యసభకు పంపిన మమత, ఇప్పుడు మేనకా గురుస్వామిని ఎంపిక చేయడం వెనుక స్పష్టమైన వ్యూహం కనిపిస్తోంది. పార్లమెంటులో చట్టాల రూపకల్పన సమయంలో రాజ్యాంగబద్ధమైన, న్యాయపరమైన లోతుపాతులు తెలిసిన వ్యక్తులు ఉండటం తృణమూల్ కాంగ్రెస్‌కు జాతీయ స్థాయిలో బలాన్ని ఇస్తుంది. సామాజిక హక్కుల కోసం పోరాడే వ్యక్తిని ఎంపీగా పంపడం ద్వారా టీఎంసీ ఒక లిబరల్, ప్రోగ్రెసివ్ పార్టీగా తన ఇమేజ్‌ను పెంచుకోవాలని చూస్తోంది. బెంగాల్ నుంచి ఇతర ప్రాంతాల మేధావులను ఎంపిక చేయడం ద్వారా పార్టీని కేవలం ఒక ప్రాంతీయ శక్తిగా కాకుండా జాతీయ శక్తిగా ప్రొజెక్ట్ చేసే ప్రయత్నం జరుగుతోంది.తెలంగాణ బిడ్డగా, రాజ్యాంగ రక్షకురాలిగా, సామాజిక హక్కుల గొంతుకగా మేనకా గురుస్వామి ప్రస్థానం స్ఫూర్తిదాయకం. కేవలం న్యాయవాదిగానే కాకుండా, పార్లమెంటేరియన్‌గా ఆమె దేశ చట్టసభల్లో ఎటువంటి మార్పులు తీసుకువస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒక తెలుగు మహిళ పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించడం మనందరికీ గర్వకారణం. మార్చి 16న జరిగే ఎన్నికల తర్వాత ఆమె పార్లమెంటులో అడుగుపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది.

# మహిళలకు పెట్రోల్ బంకులు

హైదరాబాద్, మార్చి 5, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రతిష్టాత్మక ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం కింద అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాల్లో మహిళలతో పెట్రోల్ పంపులను ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించింది. ఈ పెట్రోల్ బంకులను ఏరియా లెవల్ ఫెడరేషన్లు(ఏఎల్ఎఫ్), టౌన్ లెవల్ ఫెడరేషన్లు (టీఎల్ఎఫ్) ద్వారా ఏర్పాటు చేస్తారు. ప్రతి జిల్లా ప్రధాన కార్యాలయంలో సంబంధిత జిల్లా మహిళా సమాఖ్య కనీసం ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఇటీవల అధికారులను ఆదేశించారు. అధికారుల ప్రకారం.. ఈ చొరవ మహిళా సమాఖ్యలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అదే సమయంలో జిల్లా స్థాయిలో పారదర్శకంగా, వృత్తిపరంగా ఇంధన రిటైల్ కార్యకలాపాలను చేయవచ్చు. పెట్రోల్ పంపుల ద్వారా ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో దశలవారీగా అమలు ప్రారంభమవుతుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణ మున్సిపల్ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మిషన్ల ద్వారా పెట్రోల్ పంపులను స్థాపించడానికి సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసింది. సంబంధిత జిల్లా సమాఖ్య లేదా ౹ఒఈలు నిర్వహించే పెట్రోల్ పంపులను ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించాలని అన్ని జిల్లా కలెక్టర్లను కూడా కోరింది. మార్గదర్శకాల ప్రకారం, సంబంధిత చమురు కంపెనీలతో సమన్వయంతో జిల్లా యంత్రాంగం ప్రధాన ప్రదేశాలలో తగిన భూమిని గుర్తిస్తుందని అధికారులు తెలిపారు. భూమి లీజుకు సంబంధించిన ప్రతిపాదనలను మెప్మాకి సమర్పించాలి. అయితే లీజు డాక్యుమెంటేషన్ – నిబంధనల ప్రకారం 20 లేదా 30 సంవత్సరాలకు చమురు కంపెనీలతో సంప్రదించి ప్రాసెస్ చేస్తారు. అవి రిజిస్ట్రేషన్ ఖర్చులను భరిస్తాయి. టీఎల్ఎఫ్, ఏఎల్ఎఫ్‌లు చమురు కంపెనీలతో చర్చల ఆధారంగా నిర్మాణ, సంసిద్ధత పనులను చేపడతాయి. జిల్లా కలెక్టర్ ఆమోదించిన తీర్మానాల ద్వారా టీఎల్ఎఫ్/ఏఎల్ఎఫ్ వర్కింగ్ క్యాపిటల్‌ను సమీకరిస్తాయి. సజావుగా పనిచేయడానికి మెప్మా, సంబంధిత సమాఖ్య మధ్య ఒక అవగాహన ఒప్పందంపై సంతకం జరుగుతుంది. చమురు కంపెనీలు డీలర్‌షిప్ లైసెన్స్‌లను జారీ చేసినప్పటికీ కార్యాచరణ నియంత్రణ టీఎల్ఎఫ్/ఏఎల్ఎఫ్ వద్దనే ఉంటుంది. మెప్మా సాంకేతిక, హ్యాండ్‌హోల్డింగ్ మద్దతును అందిస్తుందని, కార్యకలాపాలు ప్రారంభించే ముందు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ తప్పనిసరిగా పొందాలని అధికారులు చెబుతున్నారు.'సమాఖ్యలు ఉమ్మడి కరెంట్ బ్యాంక్ ఖాతాను తెరవాలి. పాన్, వ్యాట్ రిజిస్ట్రేషన్లు పొందాలి. యజమాని పేరు మెప్మా ౹ఒఈ ఫిల్లింగ్ స్టేషన్ లేదా మెప్మా ౦ఒఈ ఫిల్లింగ్ స్టేషన్ అని జాబితా చేయాలి. ఇంధన పంపిణీ యూనిట్ల స్టాంపింగ్, ఇంధన అమ్మకాలను పర్యవేక్షించడానికి ఆటోమేషన్ వ్యవస్థల సంస్థాపన, డిజిటల్, మాన్యువల్ రికార్డుల నిర్వహణ కోసం మార్గదర్శకాలు లీగల్ మెట్రాలజీ విభాగంతో సమన్వయాన్ని తప్పనిసరి చేస్తాయి.' అని అధికారులు పేర్కొన్నారు. మహిళలు నిర్వహించే పెట్రోల్ పంపుల మేనేజర్లు, ఇంధన సహాయకులను జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో టీఎల్ఎఫ్, ఏఎల్ఎఫ్ తీర్మానాల ద్వారా స్వయం సహాయక బృందాల నుండి ఎంపిక చేస్తారు. ముందస్తు అనుమతితో ఇంధన కమిషన్ ఛార్జీలను గౌరవ వేతనం, విద్యుత్ బిల్లులు, నిర్వహణ ఖర్చులను తీర్చడానికి ఉపయోగించవచ్చు. జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జరిగే కార్యనిర్వాహక కమిటీలు నెలకు రెండుసార్లు కార్యకలాపాలను సమీక్షిస్తాయి. టీఎల్ఎఫ్/ఏఎల్ఎఫ్‌లకు వర్కింగ్ క్యాపిటల్ తిరిగి చెల్లించడంతో సహా నికర లాభాల వినియోగాన్ని నిర్ణయిస్తాయని తెలుస్తోంది.

# అడ్డగోలగా కలప స్మగ్లింగ్

నిజామాబాద్, మార్చి 5, అటవీ ప్రాంతాల్లో చెట్ల నరికివేతతో వృక్షాలు వినిపిస్తున్నాయి. స్మగ్లర్ల గుడ్డలు వేటు తో పెద్ద పెద్ద చెట్లు నేల కొరకుతున్నాయి. రాత్రి వేళలో జరుగుతున్నాయి. అటవీ శాఖ అధికారులు తమకేమీ పట్టించుకోనట్టుగా వ్య వరించడంతో ఈ తతంగం కొనసాగుతుంది. స్మగ్లర్లు, అటవీశాఖ అధికారులు కలిసి కలప స్మగ్లింగ్ కు అవకాశం ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీ ప్రాంతాలను కబ్జా గురైనప్పటికీ పట్టించుకోని అధికారులు, ఇటు అటవి సంపదను కూడా పట్టించుకున్న పాపను పోవడం లేదు. రాత్రి వేళల్లో చెట్లను నరకడం, టాక్టర్లలో దంపు చేయడం ఈ స్మగ్లర్లకు అలవాటుగా మారిపోయింది.

అటు అటవీశాఖ అధికారులు కానీ, పోలీస్ శాఖ అధికారులు కానీ పట్టించుకున్న పాపాలు పోవడం లేదు. కల్ప తరలిపోతున్న వీరు ఆ దిశగా దృష్టి సారించలేం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్ని, బాన్సువాడ, కోనాపూర్, హనుమాజిపేట్, బడాపాడు, రుద్రూర్, ప్రాంతాల నుండి కల్ప స్మగ్లింగ్ జరుగుతున్నట్లు సమాచారం. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అనుచరుడు ఈ వ్యాపకాలకు పాల్పడుతున్నట్లు సమాచారం.

అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని కల్ప స్మగ్లింగ్కు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పేరును చెప్పుకొని సదరు నాయకుడు తనకున్న వ్యాపారాన్ని నెరవేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రాజకీయ ముసుగుల జరుగుతున్న ఈ తతంగం అటవీ ప్రాంతాల్లో వృక్షాలను తెగ నరికేసే స్థాయికి వచ్చింది. అధికారులు పట్టించుకోకపోవడమా..? పోలీసు అధికారులు అటువైపుగా అదృష్ట సాధించకపోవడమా...? ఏదో ఏమో కానీ వీరి దందా మాత్రం కొనసాగుతోంది. అటవీ ప్రాంతాలలోని విలువైన టేకు, ఇతర చెట్లను కలప స్మగ్లర్లు ఇష్టం వచ్చినట్లు నరుకుతున్నారు. పట్టపగలే నెంబర్ ప్లేట్లు లేని బండ్లపై వచ్చి కలప దుంగలను కొడుతున్నారు. పగలు సేకరించిన కలపను అటవీ ప్రాంతాల్లోనే దాచి అర్థ రాత్రులు అక్రమంగా తరలిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఈ తంతు సాగుతున్నప్పటికీ ఫారెస్ట్ ఆఫీసర్లు మాత్రం తమకేమీ పట్టదు అన్నట్లుగా వ్యవరిస్తున్నారు. ఫీల్ వెరిఫికేషన్ కు దూరంగా ఉంటూ కార్యాలయాల్లోనే కాలక్షేపం చేస్తున్నారని అటవీ శాఖ అధికారులపై స్థానికులు మండిపడుతున్నారు. విలువైన కలప నరికివేత అక్రమ రవాణాలో స్థానికంగా ఉన్న ఓ చోటా లీడర్ స్మగ్లర్ ను మించిపోయాడు. బిచ్కుంద మండలంలోని అన్ని గ్రామాలలో సంచరిస్తున్న ఓ కలప స్మగ్లింగ్ ముఠా దమ్ముంటే పట్టుకోండి అంటూ ఫారెస్ట్, పోలీస్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు సవాల్ విసురుతున్నారు. గత కొంతకాలంగా ఈ మండలంలో సంచరిస్తున్న ఈ ముఠా సభ్యులు విలువైన కలప దుంగలను రాత్రికి రాత్రే తరలిస్తున్నారుఈ క్రమంలో కేవలం ఫారెస్ట్ భూముల్లోని చెట్లను మాత్రమే కాకుండా పొలాల వద్ద ఏపుగా పెరిగిన రైతులకు చెందిన టేకు చెట్లను సైతం నయానో బయానో చెల్లించిఎత్తుకెళ్తున్నారు. పొలం గట్ల వెంబడి పలువురు రైతులకు చెందిన ఏపుగా పెరిగిన కలప చెట్లను దుంగలుగ కొట్టి ఎత్తుకెళ్తున్నారు. ఓవైపు ప్రభుత్వం వనమహోత్సవం పేరుతో అటవీ సంపదను పెంపొందించే ప్రయత్నం చేస్తుంటే కలప స్మగ్లింగ్ జీవనాధారంగా ఎంచుకున్న కొందరు ఇష్టం వచ్చినట్లు అడవుల నరుకుతున్నారు.

దీంతో అడవుల నరికివేత వన్యప్రాణులకు ముప్పుగా మారింది. ఈ క్రమంలో ఆహారం నీరు దొరకక వన్యప్రాణులు సమీప గ్రామాలలోకి వస్తూ వేటగాళ్ల ఉచ్చులో పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో జింకలు, దుప్పులు వంటి వాటిని యువత కాపాడి ఫారెస్ట్ అధికారులకు అప్పచెప్పుతున్నారు. కానీ వెలుగులోకి రాకుండా వన్యప్రాణులు ప్రమాదాల బారిన పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. అటవీ సంపద రక్షణ పట్ల ఫారెస్ట్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఫీల్ వర్క్ కు దూరంగా ఉంటూ ఎక్కువ భాగం ఆఫీస్ పనులకే పరిమితమయ్యారన్న వాదనలు లేకపోలేదు. అడవుల నరికివేత వన్యప్రాణుల వేట వంటి తదితర విషయాల్లో ఎవరైనా సమాచారం ఇస్తే తప్ప దాడులు జరపడం లేదన్న అపవాదు మూటగట్టుకుంటున్నారు.

అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బిచ్కుంద మండలంలో గతంలో ఓ రెండు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున అడవులను ధ్వంసం చేసి భూమి చదును చేశారు.

అయితే ఇలాంటి ఘటనలు మండలంలో అనేక చోట్ల జరుగుతున్నాయని అటవీ సంపద రక్షణతో పాటు వన్యప్రాణులు, అటవీ భూముల సంరక్షణకు ఫారెస్ట్ అధికారులు మరిన్ని పటిష్ట చర్యలు చేపట్టాలని పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## ధరణి... భూమాత...డొల్లేనా

కరీంనగర్, మార్చి 5 తెలంగాణలో భూముల దందా? సారీ, భూముల వ్యవహారం అద్భుతం! ప్రభుత్వం మారినా పోర్టల్ పేరు మారినా రైతుల కష్టాలు మాత్రం 'ఎటర్నల్' అన్నట్టు సాగుతున్నాయి. ధరణి పోయి భూ భారతి వచ్చింది. కానీ పాత సమస్యలే కొత్త వేషంలో మళ్ళీ దర్శనమిస్తున్నాయి. పేరు మారిస్తే జాతకం మారుతుందని నమ్మే మన పాలకులకు.. సాఫ్ట్‌వేర్ కూడా అంతే అనిపిస్తుందేమో!'ధరణి'లో వంద రకాల సమస్యలు ఉంటే, వాటిని పరిష్కరిస్తామని వచ్చిన 'భూ భారతి'లో కొత్తగా లొసుగులు బయటపడుతున్నాయి. అంటే పాత సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్తవి బోనస్‌గా వస్తున్నాయన్నమాట. ఇదో రకమైన 'డబుల్ బొనాంజా' రైతులకు!ధరణి ఉన్నప్పుడు స్లాట్ రద్దు చేసుకుంటే కట్టిన డబ్బులు తిరిగి రావడానికి అంతులేని జాప్యం జరిగేది. ఇప్పుడు భూ భారతి వచ్చాక కూడా అదే పరిస్థితి. ప్రభుత్వం దగ్గర డబ్బులు తీసుకోవడం తెలుసు.. కానీ తిరిగి ఇవ్వడం కొంచెం 'కష్టం' కదా మరి!ఇక అతిపెద్ద కామెడీ ఏంటంటే? మీ సేవ ఏజెంట్లు రిజిస్ట్రేషన్ ఛార్జీలను జేబులో వేసుకుంటుంటే సర్కార్ దాన్ని అడ్డుకోలేకపోతోంది. తహశీల్దార్లకు ఆ ఛార్జీలను చూసే అవకాశం లేకపోవడంతో ఏజెంట్లు కోట్లు వెనకేసుకుంటున్నారు. ప్రభుత్వానికి మాత్రం చుక్కెదురు. వరంగల్ పోలీసులే రంగంలోకి దిగి అరెస్టులు చేసే వరకు ఈ వ్యవహారం సర్కారుకు తెలియకపోవడం, వారి 'పనితీరుకు' అద్దం పడుతోంది.

ఈ సమస్యలన్నీ పరిష్కారం కావడానికి, భూ భారతి పోర్టల్ పక్కాగా మారడానికి మరో ఆరు నెలలు పడుతుందని అధికార వర్గాలే చెబుతున్నాయి. అంటే అప్పటివరకు రైతుల తిప్పలు యథాతథమే! పేరు మార్చి ప్రజలను బురిడీ కొట్టించడం కాకుండా సమస్యల మూలాలను పట్టుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారుధరణిలో సమస్యలు ఉంటే భూ భారతి తెచ్చారు, మరి భూ భారతిలో సమస్యలు ఉంటే ఏం తెస్తారు? 'భూ నరకం'? ఏది ఏమైనా తెలంగాణలో భూమి కొన్నా, అమ్మినా.. అది ఒక పెద్ద 'సాహస యాత్రే'!

## బోగోలు ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి తెప్పోత్సవం

## పక్కకు ఒరిగిన తెప్ప ,భక్తులకు తప్పిన ముప్పు

నెల్లూరు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. నెల్లూరు జిల్లా బోగోలు మండలం స్వామివారి తెప్పోత్సవం నిర్వహిస్తుండగా తెప్ప పక్కకి ఒరిగిపోయింది. దాంతో కొందరు భక్తులు నీళ్లలోకి పడిపోయారు. సామర్థ్యానికి మించి ఒకేసారి తెప్పపైకి 80 మందికి పైగా ఎక్కడంతో ఘటన జరిగింది. తెప్ప ఒకపక్క మునిగిపోవడంతో స్వామివారిని చేతులతోనే భక్తులు మోస్తూ ఊరేగించారు.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి




తిరుమల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం ఉదయం కలియుగ దైవం వేంకటేశ్వర స్వామివారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. తెల్లవారుజామున స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ పండితులు వేద ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ స్వామివారి సేవలో పాల్గొనడం ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ఆ కలియుగ ప్రత్యక్ష దైవం అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నానని అన్నారు.

## దర్శిలో బెల్ట్ షాపుల ఆట కట్టించిన పోలీసులు

### జిల్లా ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి ప్రత్యేక బృందాలు

### అక్రమ మద్యం విక్రేతలపై కేసుల వర్షం





ఒంగోలు ప్రకాశం జిల్లా దర్శి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న అక్రమ బెల్ట్ షాపులపై దర్శి పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పలువురు నిర్వాహకులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి భారీగా మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా ఎవరైనా మద్యం విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా యువతను పెడదారి పట్టిస్తున్న ఇటువంటి అక్రమ వ్యాపారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, ప్రతి గ్రామంలోనూ నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. అక్రమ మద్యం లేదా ఇతర నిషేధిత వస్తువుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని ప్రజలను కోరారు.

## రెండు గంజాయి కేసుల్లో నలుగురు విద్యార్థులు అరెస్టు



సంగారెడ్డి పటాన్ చెరు ఆబ్కారీ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు కేసుల్లో గంజాయి విక్రయిస్తుండగా నల్గురు విద్యార్థులు పోలీసులకు దొరికిపోయారు. ఒక కేసులో 297 గ్రాముల గంజాయిని సంగారెడ్డి జిల్లా టాస్కోర్స్ అధికారులు పట్టుకున్నారు. మరొక కేసులో 5.4 గ్రాముల హైబ్రిడ్ గంజాయి ని ఎస్టిఎఫ్ బృందం పట్టుకుంది. హైదరాబాద్ లో వేర్వేరు కళాశాలలో డిగ్రీ చదువుతున్న సాయి చరణ్, అభిషేక్, స్థానికంగా ఉన్న ప్రముఖ విద్యాసంస్థలో చదువుతున్న సాకేత్ రెడ్డి, ఆదిత్య కుమార్ లు నిందితులు. రెండు కేసుల్లో కేసులు నమోదు చేసి పటాన్ చెరు ఆబ్కారీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## మోసాలకు పాల్పడిన ముత్తూట్ బ్రాంచ్ మేనేజర్ అరెస్టు



నల్గొండ మిర్యాలగూడలో మోసాలకు పాల్పడుతున్న ముత్తూట్ ప్రైవేట్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ ను పోలీసులు అరెస్ట్ చేసారు. అతని వద్ద నుండి 4 లక్షల నగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. తాకట్టులో ఉన్న బంగారం తక్కువ ధరకే ఇప్పిస్తానంటూ కస్టమర్లను మోసం చేసినట్లు గుర్తించారుజ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పి రాజశేఖర్ రాజు వివరాలను వెల్లడించారు. ఇలాంటి మోసగాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలంటూ డీఎస్పీ సూచించారు.

## డిఎంకే,కాంగ్రెస్ మధ్య కుదిరిన సీట్ల సర్దుబాటు

చెన్నై తమిళనాడు లో అధికార డిఎంకే, కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాటు కుదిరింది. 28 అసెంబ్లీ స్థానాలు,01 రాజ్యసభ సీటు ఇస్తామని డీఎంకే స్పష్టం చేసింది. దానికి కాంగ్రెస్ అంగీకరించింది. దీంతో డీఎంకే,కాంగ్రెస్ పొత్తు కంటిన్యూ అయినట్లే. ఇంతకుముదు టీవీకే అధినేత విజయ్, కాంగ్రెస్ కు పొత్తు ఆఫర్ ఇచ్చారు. కానీ చివరకు కాంగ్రెస్ డీఎంకేతో కలిసి వెళ్లేందుకు మొగ్గు చూపింది.

# మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన నీరజ బాల్ రెడ్డి

తాండూరు మునిసిపల్ చైర్ పర్సన్ గా నీరజా బాల్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలక్షన్లలో రెండున్నర సంవత్సరాలు గడిచిన కాలంలో అభివృద్ధి పని ఎలా జరిగిందో ప్రజలు చూసి మరోసారి ఓటు వేశారు. తాండూర్ డెవలప్మెంట్ ను మార్పు దిశగా కొనసాగిస్తాం . నీటి కొరత లేకుండా కాగ్న నది నుండి తాండూరుకు తాగునీరు అందిస్తామని అన్నారు. మనోహర్ రెడ్డి తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పై ఘాటుగా వ్యాఖ్యానించారు. బాల్ బచ్చవ్. నువ్వు అభివృద్ధి గురించి మాట్లాడుతావు కానీ నీ సొంత మండలాన్ని అభివృద్ధి పరచుకోవడం చేతకాలేదు. నువ్వు గడిచిన ఐదు సంవత్సరాలు ఏం అభివృద్ధి చేశావు చూపించు . ఒక జూనియర్ కాలేజ్ స్థాపించడానికి చేతకాలేని సన్యాసివి నువ్వు . 30 పడకాల ఆస్పత్రిని ప్రారంభించింది మా కాంగ్రెస్ ప్రభుత్వం. మీ జీవోలు అనేకం తెచ్చి శిలాఫలకానికే పరిమితమైన మీ జీవోలు . గత ఐదు సంవత్సరాలు మీరు చేసిన పనులు ఏవో రెండున్నర సంవత్సరాలు మేము చేసిన పనిలేవు చర్చలకు సిద్ధంగా ఉన్నాం . కోట్ పల్లి ప్రాజెక్టుకు తట్టెడు మన్ను తీయడం చేతకాలేని దద్దమ్మ నువ్వు.

మేం వచ్చిన తర్వాత 100 కోట్ల నిధులతో కాల్వ పనులు ప్రారంభించాం. నువ్వు చూపిస్తున్న సినిమా టీజర్ గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికలలో నీకు మేము చూయించినామ్. వచ్చే ఎమ్మెల్యే ఎలక్షన్లలో తాండూరును చూడడానికి భయపడి పోయేలా చేస్తామని అన్నారు.

## రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి గులాబీ పార్టీ దూరం !

హైదరాబాద్ తెలంగాణలో వచ్చే ఏప్రిల్ 9వ తేదీతో ఇద్దరు రాజ్య సభ సభ్యుల టర్మ్ ముగుస్తుంది. బీఆర్ఎస్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కె.ఆర్.సురేష్ రెడ్డి, కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అభిషేక్ సింగ్వీల పదవీకాలం ముగియనుంది. దీంతో రాజ్యసభ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పోటీలో ఉంటుందా లేదా అనే చర్చ జరిగింది.ప్రస్తుతం ఉన్న సంఖ్యా బలం ప్రకారం రెండు రాజ్యసభ స్థానాలు కాంగ్రెస్ పార్టీకి దక్కే అవకాశం ఉంది.ఒక వేళ బిఆర్ఎస్ పోటీ చేస్తే ఎన్నిక అనివార్యం అయ్యేది.కానీ బిఆర్ఎస్ నుంచి ఎవరూ నామినేషన్లు వేయకపోవడంతో రెండు స్థానాలు కాంగ్రెస్ పార్టీకి ఏకగ్రీవం కానున్నాయి.

తొలుత బిఆర్ఎస్ రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించింది.ఇక బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో కేటీఆర్,హరీష్ రావు భేటీ అయ్యి పలుమార్లు చర్చించారు. ముస్లిం మైనారిటీ అభ్యర్థిని బరిలోకి దింపాలని భావించారు. కానీ ఉన్నట్లుండి ఎందుకు సైలెంట్ అయ్యారు అనేది పొలిటికల్ సర్కిల్స్ లో హాట్ టాపిక్ గా మారింది.బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలను గెలిచింది. ఇద్దరు ఎమ్మెల్యేలు మరణించారు.ఉప ఎన్నికల్లో రెండు స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది.ఆ తర్వాత పది మంది ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బిఆర్ఎస్ బలం 27 కు చేరింది ఇక పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. మరోవైపు పది మంది ఎమ్మెల్యేలపై బిఆర్ఎస్ సుప్రీంకోర్టులో అనర్హత పిటీషన్ వేసింది.స్పీకర్ విచారణ చేపట్టి ఎనిమిది ఎమ్మెల్యేలకు క్లిన్ చిట్ ఇచ్చారు.మరో ఇద్దరు ఎమ్మెల్యేలపై విచారణ జరుగుతోంది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఇరుకున పెట్టే విధంగా రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటీ చేసే అవకాశం ఉందని చర్చ జరిగింది.

రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ తమ అభ్యర్థిని బరిలోకి దింపితే పార్టీ తరపున విప్ జారీ చేయాల్సి ఉంటుంది.కానీ ఒకవేళ విప్ ను ధిక్కరించినా ఆ ఎమ్మెల్యేపై వేటు పడే అవకాశం లేదు.కానీ పార్టీ తరపున రాజ్యసభ ఎన్నికల పోలింగ్ ఏజెంట్ కు చూపించి ఎమ్మెల్యేలు తమ ఓటు వేయాల్సి ఉంటుంది.దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఎవరికి ఓటు వేశారో గులాబీ పార్టీ తెలుసుకునే అవకాశం ఉండేది.అయితే దీని వలన ఆ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడదు. ప్రస్తుతం ఇద్దరు ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్ పై విచారణ జరుగుతోంది.ఒకవేళ గులాబీ పార్టీ పోటీలో ఉంటే ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేస్తే అనర్హత విచారణలో తీర్పు అనుకూలంగా రావచ్చు.పది మంది ఎమ్మెల్యేలు ఓటింగ్ కు హాజరై మొదటి ప్రిఫరెన్స్ ఓటు బిఆర్ఎస్ అభ్యర్థికి వేసి రెండవ ప్రిఫరెన్స్ ఓటు కాంగ్రెస్ అభ్యర్థికి వేస్తే అది బిఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించ వచ్చు.అదే విధంగా ఓటింగ్ కు హాజరు కాకపో వచ్చు.ప్రస్తుతం గులాబీ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేల్లో ఎవరైనా మొదటి ప్రాధాన్యత లేదా రెండవ ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేస్తే మొదటికే మోసం వస్తుందని బిఆర్ఎస్ అధిష్టానం భావించినట్లుగా ప్రచారం జరుగుతోంది.అందుకే చివరి నిమిషంలో రాజ్య సభ ఎన్నికలపోటీనుంచి తప్పుకున్నట్లుగా సమాచారం. మొత్తానికి రాజ్యసభ ఎన్నికల్లో సరైన సంఖ్యా బలం లేకపోవడం, ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్ పై విచారణజరుగుతుండటంలాంటి అంశాలతో గులాబీపార్టీ రాజ్యసభ పోటీనుంచివిరమించుకుంది.

## పరిగి పట్టణంలో ఫూట్ పాత్ అక్రమణల తొలగింపు

వికారాబాద్ పరిగి పట్టణంలో ఫుట్పాత్ ఆక్రమణదారులు, అడ్డగోలు పార్కింగ్పై మున్సిపల్ మరియు పోలీస్ శాఖలు సంయుక్తంగా ఉక్కుపాదం మోపాయి. గత కొంతకాలంగా ఫుట్పాత్లను కబ్జా చేసి వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో పాదచారులు రోడ్లపై నడవాల్సి వస్తోంది. దీనివల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులతో అధికారులు రంగంలోకి దిగారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి పోలీస్ శాఖ నేడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది.ఫుట్పాత్లపై అక్రమంగా నిర్మించిన షెడ్లు, దుకాణాల ముందు పెట్టిన సామాగ్రిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. అదేవిధంగా రోడ్లపై అడ్డదిడ్డంగా పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను మున్సిపల్ వాహనాల్లో పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలోనే ఆక్రమణలపై దుకాణదారులకు నోటీసులు ఇచ్చి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. అయినప్పటికీ కొందరు స్పందించకపోవడంతో ఈ కఠిన చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఫుట్పాత్లు ఆక్రమిస్తే కేవలం సామాగ్రి తొలగించడమే కాకుండా, చట్టపరమైన కేసులు కూడా నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

## తిరునాళ్లలో రికార్డింగ్ డ్యాన్సులు మండిపడుతున్న భక్తులు

పల్నాడు.. క్రోసూరు మండలం తాళ్ళూరు గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తిరునాళ్ళ లో రికార్డింగ్ డాన్సులు హల్చల్ చేశాయి. రికార్డింగ్ డాన్సులు వేదిక పై తెలుగు దేశం జెండాలు రెపరెపలాడాయి. రికార్డింగ్ డాన్స్ ల పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు . దేవుడి కార్యక్రమాల పేరుతో మహిళల పై చిందులు వేయడం పై స్థానికులు మండిపడ్డారు. రికార్డింగ్ డాన్సులు జరుగుతున్నా పోలీసుల చోద్యం చూస్తూ ఉండటం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రికార్డింగ్ ల పై ప్రభుత్వం నిషేధించానా విష సంస్కృతి కి బీజం వేస్తున్నారని భక్తుల వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## కారు ప్రమాదం స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



నిజామాబాద్ నగరంలో బైపాస్ రోడ్డులో గురువారం తెల్లవారుజామున కారు అజాగ్రత్తగా నడిపి, పల్టీ కొట్టిన సంఘటన స్థలాన్ని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పరిశీలించారు.

కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రాంతానికి చెందిన చింతల శ్రీనివాస్ ఇటుకల బట్టి వ్యాపారస్తుల వద్ద పని చేస్తున్నారు. కార్మికులు నాందేడ్ కు ఫ్యామిలీ విషయం మాట్లాడడం కోసం వెళ్లి తిరిగి ప్రయాణం అవుతున్న సందర్భంలో గురువారం తెల్లవారుజామున నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో గల మారుతి ఈకో టి.ఎస్ 17 కె 0762 గల వాహనమును కారు డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడపడం వలన కెనాల్ పై నుంచి క్రిందపడి మూడు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించారు. . నలుగురికి తీవ్ర గాయాలు కాగా వారిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది . మిగతా ఇద్దరు మామూలు గాయాలతో బయటపడ్డారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కారు డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడపడం వలన ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని , ముఖ్యంగా బైపాస్ రోడ్డులో అతివేగముగా వాహనాలు నడపరాదని హెచ్చరించారు.ఈ కార్యక్మంలో డిచ్పల్లి ఎస్సై ఎండి ఆరిఫ్ , నిజామాబాద్ రూరల్ ఎస్హెచ్ఓ శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# టింబర్ డిపోలో భారీ అగ్ని ప్రమాదం

రంగారెడ్డి రాజేంద్రనగర మైలార్ దేవ్ పల్లి లో టింబర్ డిపోలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మైలార్ దేవ్ పల్లి లోని కాటేదాన్ ప్రాంతంలో ఉన్న సుమిత్ టింబర్ డిపో మరియు బి.డి. ప్లైవుడ్ గోడౌన్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. టింబర్ డిపోలో చెక్కలు మంటలు అంటుకుని తగలబడటంతో కార్మికులు అదుపు చేయలేకపోయారు. మంటలు అక్కడే ఉన్న కట్టెలకు వేగంగా వ్యాపించాయి. భారీగా మంటలు ఎగసిపడటంతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ జోన్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రెండు ఫైర్ ఇంజన్ల లతో సిబ్బంది గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సుమారు కోటి రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండొచ్చని అంచనా. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకుండా గోదాములు నిర్వహిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాటేదాన్ ప్రాంతంలో తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రఘురామకృష్ణ రాజు కస్టోడియల్ టార్చర్ కేసు.. విచారణకు హాజరైన ఐపీఎస్ సునీల్ నాయక్

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో, 2021 మే నెలలో నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామకృష్ణరాజును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అరెస్టు చేసి గుంటూరు సీఐడీ కార్యాలయానికి తరలించిన సంగతి తెలిసిందే. ఆ రోజు రాత్రంతా ఆయనను సీఐడీ కార్యాలయంలోనే ఉంచారు. ఆ సమయంలో సీఐడీ డీఐజీగా ఉన్న సునీల్ నాయక్, ఆ రాత్రి వేళ పలుమార్లు సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లినట్లు దర్యాప్తులో ఆధారాలు లభించాయి. దీంతో, ఆయనను ఈ కేసులో ఏ-7గా చేర్చారు. విచారణకు రావాలంటూ పలుమార్లు నోటీసులు ఇచ్చినా ఆయన హాజరు కాలేదు. ఈ క్రమంలో, సునీల్ నాయక్ ను అరెస్టు చేసేందుకు పోలీసులు పాట్నా వరకు వెళ్లినా, సాంకేతిక కారణాల వల్ల తీసుకురాలేకపోయారు. అయితే, ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించిన సునీల్ నాయక్‌కు నిరాశ ఎదురైంది. విచారణకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో, ఆయన ఈరోజు విచారణకు హాజరయ్యారు. సాయంత్రం 5 గంటల వరకు సాగే ఈ విచారణలో ఆ రాత్రి జరిగిన పరిణామాలపై పోలీసులు ఆయన్ను ప్రశ్నిస్తున్నారు. 9వ తేదీ వరకు విచారణ కొనసాగనుంది.

## రజక సంఘాల అందోళన

హైదరాబాద్ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసికందు హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని... నిర్లక్ష్యం వహించిన డిఎస్పీ , సిఐ , ఎసై లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ రజక వృద్ధతిదారుల సంఘం ఆందోళనకు దిగింది. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు సంఘం నాయకులు నిరసన చేపట్టింది. ఒక్కసారిగా రోడ్డుపై బైటాయించేందుకు వెళ్లిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులకు రజక సంఘం నాయకుల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో వారిని బలవంతంగా అరెస్ట్ చేసారు.

## కుమ్మెర ఘటనపై హెచ్చార్సికి పిర్యాదు

హైదరాబాద్ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన రెండు నెలల చిన్నారి మృతి ఘటనలో బాధితులకు న్యాయం జరగలేదని ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు , బిసి , ఎస్సి , ఎస్టీ జేఏసీ చైర్మెన్ డా.విశారదన్ మహారాజ్ అన్నారు. చిన్నారి తల్లితండ్రులు గణేష్ , మౌనికలతో కలిసి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షామీమ్ అక్తర్ ను బిసి పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మెన్ బాలరాజ్ గౌడ్ , విశారదన్ మహారాజ్ లు కలిసి ఫిర్యాదు చేశారు. రెండు నెల చిన్నారి మృతికి కాకకులైన వారిపై హత్య కేసు నమోదు చేయలేదని , వారిని ఇప్పటివరకు అరెస్ట్ చేయలేదని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుండి బాధిత కుటుంబానికి ఎలాంటి చేయూత అందలేదని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా పోలీసులు న్యాయం చేయడం లేదని , రాష్ట్ర డీజీపీని కలిశామని , కానీ ఆయన నుండి కూడా ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కమిషన్ నుండైన బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన కమిషన్ , చిన్నారి హత్య ఘటనపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని రాష్ట్ర డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది.

## విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి :05 రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని చంద్రబాబు నాయుడు మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సుపరిపాలన అందించాలని కోరుకున్నట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. విజయవాడకనకదుర్గమ్మ ఆలయంలో గురువారం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,నియోజవర్గ కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలసి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మరో 20 ఏళ్లు ప్రజలకు సుపరిపాలన అందించాలని దుర్గమ్మను కోరుకున్నట్లు తెలిపారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం లో సంక్షేమం , అభివృద్ధినీ రాష్ట్రానికి రెండు కళ్లులా అమలు చేస్తున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరగాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు విజయవాడ కనకదుర్గమ్మను కోరుకున్నారు.

## బన్సీలాల్ పేట లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటన

హైదరాబాద్ అప్పుడే మంచినీటి సమస్యలు విద్యుత్ కోతలు మొదలయ్యాయని, వేసవికాలం సమీపిస్తున్న ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతుందంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు.. సికింద్రాబాద్ బన్సిలాల్ పేట్ చాచా నెహ్రూ నగర్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బస్తీ పర్యటన నిర్వహించారు.. ఈ సందర్భంగా పలు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తుండగా టిఆర్ఎస్ నేతలు అడ్డుపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే ,కార్పొరేటర్ లేకుండా ప్రారంభోత్సవం చేయడం సరైనది కాదంటూ వాగ్వాదం కు దిగడం తో, తాను కేవలం బస్తీ పర్యటనకు వచ్చానని ప్రారంభోత్సవాలు చేసేది లేదంటూ కిషన్ రెడ్డి వారికి నచ్చ చెప్పారు.. బస్తీలో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు, మంచినీటి కుళాయిలను ప్రారంభించి, నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ హాల్ను సందర్శించారు. ప్రధాన కూడలి లో బీజేపీ జెండా ఎగరవేయడంతో పాటు, స్థానిక సమస్యలు తీర్చే బాధ్యత తనదంటూ హామీ ఇచ్చారు.. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతామంటూ ప్రకటించే, ఆ మాటని సీఎం మర్చిపోయారని, బస్తీలో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయంటూ ఆయన ఆసహనం వ్యక్తం చేశారు.. మున్సిపల్ శాఖను తన వద్ద పెట్టుకొని, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం లేదంటూ, సీఎం పనితీరుపై కిషన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు

### సునీల్ నాయక్ ను విచారించిన ఎస్పీ దామోదర్

గుంటూరు రఘురామ కృష్ణం రాజు కేసులో ఐపిఎస్ అధికారి సునీల్ నాయక్ విచారణ హాజరైయారు. సి సి ఎస్ పోలీస్ స్టేషన్ విచారణ కొనసాగింది. ఎస్పీ దామోదర్ బృందం విచారించారు. హై కోర్టు ఆదేశాలు మేరకు ఐపీఎస్ సునీల్ నాయక్ విచారణకు వచ్చారు.

# జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ బాలసౌరి

## ప్రజల కోసం నిలబడే ప్రతి ఒక్కరూ ఉద్యములే.. ఉద్యమి కార్యక్రమం జనసేన పార్టీ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుంది..

గుడివాడ జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంను రాజేంద్ర నగర్ పూర్ణచంద్రరావు కమిటీ హాల్ నందు ఉద్యమి కార్యక్రమము ను గుడివాడ జనసేన పార్టీ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన నాయకులు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి విచ్చేశారు..

ఈ కార్యక్రమంలో ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ కొన్ని ఉద్యమాలు మాత్రం అధికారానికి మించి సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో పుడతాయి. అలాంటి ఉద్యమాల్లో ఒకటి జనసేనపార్టీ. ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాన్ని ప్రజా సేవగా చూడాలని తెలిపారు. ఒక ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తూ సమాజానికి మేలు చేసే వ్యక్తినే ఉద్యమి అంటారు అని తెలిపారు.

జనసేన పార్టీలో కేవలం నాయకులే కాదు, గ్రామాల్లో పనిచేసే కార్యకర్తల నుండి పార్టీ అధినేత వరకు అందరూ ఉద్యములుగానే పరిగణించబడతారు. ఓటు వేసే ఓటర్ అయినా, సేవా కార్యక్రమాల్లో పాల్గొనే యువకుడు అయినా, సమస్యలపై స్పందించే కార్యకర్త అయినా ? ప్రజల కోసం నిలబడే ప్రతి ఒక్కరూ ఉద్యములే.. పార్టీ తరపున నాయకత్వ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. సమాజ సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారంలో పాల్గొనేలా సభ్యులను తీర్చిదిద్దడం ఈ శిక్షణ లక్ష్యం అని అన్నారు.. ప్రమాదవశాత్తూ మరణం సంభవిస్తే ?5 లక్షల బీమా. రెండు కళ్ళు లేదా రెండు చేతులు లేదా రెండు కాళ్లు కోల్పోతే ?5 లక్షల బీమా. ఒక కన్ను లేదా ఒక చేయి లేదా ఒక కాలు కోల్పోతే ?2.5 లక్షల బీమా. ప్రమాదవశాత్తూ పూర్తి వైకల్యం కలిగితే ?5 లక్షల బీమా అని అదే కాకుండా ప్రమాదంలో గాయపడిన కార్యకర్తలకు ?50,000 వరకు వైద్య చికిత్స బీమా కూడా అందిస్తారు అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, జనసేన నాయకులు సందు పవన్, పాలంకి సారధి, జనసేన పార్టీ వీర మహిళలు, జనసేన నాయకులు పాల్గొన్నారు..

# శ్రీ చైతన్య నవోదయ స్కూల్ గుర్తింపుని రద్దు చేయాలి




అమరావతి తమ కుమారుడి మృతి పట్ల తమకు న్యాయం చేయాలని అసెంబ్లీ వద్ద తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. సింగరాయకొండ మండలంలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థి తౌషిక్ మృతి చెందాడు. తమ కుమారుడిని చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేసారు. ఐదు నిమిషాల ముందు నవ్వుతు మాట్లాడిన అబ్బాయి ని చంపేసారంటున్నారు. స్కూలు యజమాన్యం, విద్యాశాఖ, పోలీసు యంత్రాంగం కుమ్మక్కై కేసును నీరుగారుస్తున్నారంటున్నారు. శ్రీ చైతన్య నవోదయ స్కూల్ గుర్తింపుని రద్దుచేయాలని డిమాండ్స్ చేసారు. అసెంబ్లీ వద్ద ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులను పోలీసులు అరెస్టు చేసారు. పోలీసులు అరెస్ట్ చేయడంతో చిన్నారులు భయభ్రాంతులకు గురైయారు. ప్లీజ్ ఆంటీ వదిలేయండి అంటే అంటూ పోలీసులు చిన్నారులు వేడుకున్నారు. అరెస్ట్ చేసిన వారిని తుళ్లూరు పోలీస్ స్టేషన్ తరలించారు.

# ఏఐసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ డా. అనిల్ జైహింద్ యాదవ్ కు ఘన స్వాగతం

హైదరాబాద్ మార్చ్ 5 : ఏఐసిసి ఓబీసీ విభాగం చైర్మన్ డా. అనిల్ జైహింద్ యాదవ్ అధికారిక పర్యటనలో భాగంగా గురువారం హైదరాబాద్కు చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొననున్నారు. హైదరాబాద్ విమానాశ్రయంలో ఆయనకు ఓబీసీ నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అల్లా రామకృష్ణ, అధ్యక్షులు ? ఆల్ ఇండియా ఓబీసీ ఇంటెలెక్చువల్ ఫోరం; గౌడ్ కిరణ్ కుమార్, జాతీయ అధ్యక్షులు డా. కేతూరి వెంకటేష్, తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ కన్వీనర్; రాజేష్, తెలంగాణ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్; అలాగే ఓబీసీ నాయకులు మధు బాబు, డా. అరుణ్ కేతన్ తదితరులు ఆయనను ఆహ్వానించారు. ఈ పర్యటనలో భాగంగా డా. అనిల్ జైహింద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ నిర్వహించే పలు కార్యక్రమాలలో పాల్గొనడమే కాకుండా, ఓబీసీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, మేధావులు మరియు వివిధ బీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశమై సామాజిక న్యాయం, ప్రతినిధిత్వం మరియు వెనుకబడిన వర్గాల సాధికారతపై చర్చించనున్నారు.

# ఖమ్మం అడవుల్లో కెమెరా ట్రాప్లకు చిక్కిన చిరుతపులి, ఎలుగుబంటి సంచారం



ఖమ్మం జిల్లాలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అటవీ శాఖ ఏర్పాటు చేసిన కెమెరా ట్రాప్లలో ఇటీవల చిరుతపులి (ఖజీనిబిష్ప్రవతీజీ జూజీతీటబీబ) మరియు ఎలుగుబంటి (ఓవశ్రీబీతీబబీబ బీతీబతినిబీబ) సంచారానికి సంబంధించిన దృశ్యాలు నమోదయ్యాయి. ఈ పరిణామం జిల్లాలోని అటవీ పర్యావరణ వ్యవస్థలో వన్యప్రాణుల ఆరోగ్యకరమైన జీవనానికి నిదర్శనంగా నిలుస్తోంది.

వన్యప్రాణుల జనాభాను శాస్త్రీయంగా పర్యవేక్షించడానికి మరియు జీవవైవిధ్య నమూనాలను అర్థం చేసుకోవడానికి అటవీ శాఖ నిరంతరం కృషి చేస్తోంది. ఖమ్మం జిల్లా పరిధిలోని అడవుల్లో మెరుగైన ఆవాస పరిస్థితులు మరియు పర్యావరణ సమతుల్యత వల్లే ఈ వన్యప్రాణుల ఉనికి సాధ్యమైందని అధికారులు తెలిపారు. గడిచిన ఏడాది కాలంగా ఖమ్మం జిల్లాలో వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీ శాఖ పలు కీలక చర్యలు చేపట్టింది:



నీటి వనరుల నిర్వహణ:

వేసవి కాలంలో వన్యప్రాణుల దాహం తీర్చడానికి అటవీ ప్రాంతాల్లో శాస్త్రీయ పద్ధతిలో నీటి కుంటల (చిజీబివతీష్ప్రనీశ్రీవబ) నిర్వహణ.

అధునాతన నిఘా:

సమస్యాత్మక అటవీ ప్రాంతాలలో 360-డిగ్రీల నిఘా కెమెరాల ఏర్పాటు.

వేటగాళ్లపై చర్యలు:

అడవుల్లో వేటను అరికట్టడానికి ముమ్మర తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడం.



డ్రోన్ పర్యవేక్షణ:

అడవుల పర్యవేక్షణ మరియు వన్యప్రాణుల కదలికలను గమనించడానికి సరికొత్త డ్రోన్ టెక్నాలజీని వినియోగించడం.

పులిగుండల ఎకో-టూరిజం:

ప్రకృతిపై అవగాహన పెంచడం మరియు స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా పులిగుండల ఎకో-టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేయడం.

అటవీ అంచున ఉన్న గ్రామాల ప్రజలు రాత్రి సమయాల్లో అడవిలోకి వెళ్లకూడదని, వన్యప్రాణుల ఆవాసాలకు ఇబ్బంది కలిగించవద్దని అటవీ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. నివాస ప్రాంతాల సమీపంలో వన్యప్రాణుల సంచారం కనిపిస్తే వెంటనే సమీప అటవీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఖమ్మం జిల్లా అటవీ సంపదను మరియు వన్యప్రాణులను కాపాడటంలో స్థానిక ప్రజలు తమ సహకారాన్ని కొనసాగించాలని కోరారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి




సిద్దిపేట ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ నిర్వహణ గురించి ఏంపిడిఓలు, పంచాయతీ రాజ్ ఏఈలు, ఏ పి ఎం లకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా దిశానిర్దేశం చేసారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించాలని మరియు జిల్లాలో వివిధ శాఖలకు నిర్దేశించిన పనులను వారికి కేటాయించిన వారాలలో మరియు 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను ప్రకారం కార్యక్రమంను పగడ్బందీగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ అందజేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల విద్యా, వైద్యం, వనమహోత్సవం, తాగునీటి సరఫరా, సన్నబియ్యం, రైతు భరోసా, మహాలక్ష్మి, గృహ లక్ష్మీ, 500 గ్యాస్ సబ్సిడీ, సన్న వడ్లకు 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, హాస్టల్ లలో డైట్ ఛార్జీలు పెంపుదల, పారిశుధ్యం ఇతరత్ర కార్యక్రమాల గూర్చి ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ లో పలు పథకాల ద్వారా లబ్ది పొందిన వివరాలను ఫ్లెక్సీలు వెయ్యాలని తెలిపారు.

ఇందిరమ్మ గృహ ప్రవేశాలు రూఫ్ స్థాయిలో ఉన్నవి పూర్తి చేయించాలని ఆయా స్థాయిలో ఉన్న నిర్మాణాలను యుద్ధ ప్రతిపాదకన పూర్తి చేయించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ సంవత్సరంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులను ఎంపికలో పూరీ గుడిసెల్లో ఇబ్బందికరమైన పరిస్థితిలో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులుగా వారిని ఎంపిక చేయాలని తెలిపారు.

ఈ నెల మొత్తం ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ పనులు పూర్తి చేసుకుంటూ ఈ కార్యక్రమాలు చెయ్యాల్సి ఉంటుంది. ఉపాధి హామీలో కూలీల శాతం పెంచేందుకు కృషి చెయ్యాలని ఏంపిడిఓ లను ఆదేశించారు. మాస్టర్ జెనరేట్ లో సమస్యలు ఎదురైన ఎల్లప్పుడు వారికి టచ్ లో ఉంటూ రోజు వారిగా మానిటర్ చెయ్యాలని డిఆర్డిఓ జయదేవ్ ఆర్యను ఆదేశించారు.

# జర్నలిస్టుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉంది. మంత్రి కొలుసు పార్థసారథి,జర్నలిస్టుల చలో విజయవాడ విజయవంతం

విజయవాడ జర్నలిస్టుల పట్ల తమ కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నామన్నారు రాష్ట్ర పౌర సంబంధాల సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "చలో విజయవాడ" కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు తెలిపిన వివిధ సమస్యలపై మంత్రి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి యధాశక్తి కృషి చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల ముఖ్య సమస్యలన్నింటినీ సీఎంతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. "జర్నలిస్టులను విస్మరించం.. నిర్లక్ష్యం చేయం" అని తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం

విశాఖపట్నం విశాఖ మురళీ నగర్ సెక్టార్ -11వద్ద గ్రూప్ హౌస్ లో అగ్ని పమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో ఉన్న ఏసీ నుండి మంటలు వ్యాపించాయి. అగ్ని ప్రమాదం కారణంగా బెడ్ రూమ్ లో ఉన్న ఫర్నిచర్ , ఇతర గృహప కరణాలు దగ్ధం అయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసారు. ప్రాణ నష్టం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రాణం తీసిన కర్రల మంచె..! ముగ్గురు మృతి..ఇద్దరికి తీవ్ర గాయాలు

హైదరాబాద్ టోలిచౌకీలో నిర్మాణంలో ఉన్న భవనం గోవా కర్రలు విరిగి కిందపడ్డాయి. గోవా కర్రలు సరిగా ఏర్పాటు చేయించకపోవడంతో విరిగి పడ్డాయి. దీంతో వాటిపై నిలబడి పనులు చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు మృత్యువాత పడ్డారు. ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. టోలిచౌకి అల్ హస్నాత్ కాలనీలో భవన నిర్మాణ పనులు చేస్తూ ఐదు అంతస్తుల ఎత్తు నుంచి ఐదుగురు కార్మికులు కిందపడ్డారు. ట్లో ముగ్గురి మృతి చెందారు.

# కొత్త పుంతలు తొక్కుతున్న చైన్ స్నాచర్లు

మల్కాజిగిరి నగరంలో చైన్ స్నాచింగ్ ఘటనలు కొత్త కొత్త పద్ధతుల్లో జరుగుతున్నాయి. తాజాగా మల్కాజిగిరిలో మరో ఘటన చోటుచేసుకుంది. న్యూ నల్లకుంటకు చెందిన శ్రీమతి మల్లవజ్జుల పద్మజ (57) ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, ఆమె తల్లి మహంకాళి లక్ష్మీకాంతం (85), మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమన్పేట్లో నివాసం ఉంటున్నారు. నిన్న సాయంత్రం (మార్చి 4వ తేదీ) సుమారు 5 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు?ఒక పురుషుడు, ఒక మహిళ, ఒక చిన్న పాప బాధితురాలు లక్ష్మీకాంతం ఇంటికి వచ్చారు. "మాకు మీ ఇంట్లో ఏదైనా పని ఉందా? ఉంటే మీ ఇంట్లోనే ఉండి పని చేసుకుంటాం" అని అడిగారు. ఆమె పని లేదని చెప్పినప్పటికీ, వారిలో ఉన్న మహిళ "పాపకు దాహం అవుతుంది నీళ్లు ఇవ్వండి" అని కోరింది. దాంతో లక్ష్మీకాంతం ఇంట్లో ఉన్న ఫ్రిజ్ దగ్గరకు వెళ్లిన సమయంలో, వెనుక నుంచి వచ్చిన ఆ వ్యక్తి ఆమె నోట్లో గుడ్డ అరవకుండా చేసి క్యూ ఆమె మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు గొలుసును తెంపుకుని అక్కడి నుంచి పరారయ్యాడు.

ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇలాంటి కొత్త పద్ధతుల్లో మోసాలు, చైన్ స్నాచింగ్లు జరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

# పలు అయిల్ మిల్లులపై విజిలెన్స్ దాడులు

పల్నాడు నరసరావుపేటలో పలు ఆయిల్ మిల్లులపై విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసారు. ఆయిల్ మిల్లు,గోడౌన్ లలో తనికీలు చేసి శాంపిల్స్ ని సేకరించారు. విజిలెన్స్ ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులతో మిల్లులకు తాళాలు వేసి యజమానులు వెళ్లిపోయారు. త్వరలో చిలకలూరిపేటలో ఇలాంటి దాడులు జరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. చిలకలూరిపేటలో ప్రముఖ ఆయిల్ మిల్లులో కల్తీ వ్యవహారంపై కుప్పలు కుప్పలుగా ఫిర్యాదులు వెళుతున్నడంతో తనిఖీలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి

# నిత్యం కొనసాగుతున్న విద్యుత్ కోతలపై రైతుల ఆగ్రహం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం సబ్స్టేషన్ ముందు కొర్ర తండ రైతులు ధర్నా చేశారు. ప్రతిరోజు కరెంటు కోతలు ఎక్కువ అయ్యాయి అని, కరెంటు కోతలతో పంటలు నాశనమయ్యాయి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు సరిగ్గా ఇవ్వని ప్రభుత్వం డౌన్ డౌన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, కరెంటు 24 గంటలు కట్ కాకుండా సరఫరా చేయాలనీ రైతులు డిమాండ్ చేశారు.

# ఊరి బడిని కాపాడుకుందాం. -యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పిలుపు.



బద్వేలు పేదలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందాలంటే ఊరి బడిని కాపాడుకోవాల్సిందేనని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు.పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన “ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం” అనే నినాదంతో యుటిఎఫ్ పోరుమామిళ్ల మండల అధ్యక్షులు బి.ఈశ్వరరావు అధ్యక్షతన ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడుతూ, అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు గద్దెనెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యను ప్రమాదం లోకి నెడుతున్నారన్నారు. సేవా రంగమైన ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్యతల నుండి పాలకులు క్రమేపి తప్పుకుంటున్నారని ఆరోపించారు. గతంలో వైసిపి ప్రభుత్వం జీవో 117 ను ప్రవేశపెట్టి, పాఠశాలల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా మార్చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ విధానాన్ని అప్పటి ప్రతిపక్ష హోదాలో తప్పు పట్టిన కూటమి పెద్దలు, తాము అధికారంలోకి రాగానే 117 జీవోను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని ప్రగల్భాలు పలికారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం జీవో 117 ను పాక్షికంగా రద్దుచేసి, దాని స్థానంలో జీవో 20 ని అమలు చేశారే తప్ప విధానాల్లో మాత్రం ఏ మార్పు లేదన్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ లాంటి సంస్థలతో చేసుకున్న ఒప్పందాల మేరకే ప్రభుత్వ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా పాలకులు నిర్వీర్య పరుస్తున్నారని ఆయన ఆరోపించారు. సాల్ట్ పథకం అమలులో భాగంగా ప్రపంచ బ్యాంకు నుండి 1750 కోట్లు అప్పు తీసుకున్న ప్రభుత్వం, వారితో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రభుత్వ విద్యకు పాడె కట్టేందుకు ప్రయత్నిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. బోధనేతర కార్యక్రమాల పేరుతో పేద విద్యార్థులకు విద్య అందకుండా ప్రభుత్వం చేసే కుట్ర అందులో భాగమేనన్నారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్య పరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. పాలకుల విధానాల ఫలితంగా రాష్ట్రంలో 17వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పేదల పట్ల మక్కువ లేని పాలకవర్గాలు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ విద్యకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారన్నారు. ప్రభుత్వ బడులు మూతపడితే పేద, బడుగు, బలహీనవర్గాలు విద్యకు దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను కాపాడుకుంటూ పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు యుటిఎఫ్ కృషి చేస్తున్నదని అందులో భాగంగానే “ఊరిని కాపాడుకుందాం” అనే నినాదంతో యుటిఎఫ్ కార్యాచరణ ప్రారంభించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నామని, ఫిబ్రవరి మాసం నుండే విద్యార్థుల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించమని, విద్యార్థుల తల్లిదండ్రుల చైతన్య పరచడంతో పాటు, మేధావుల, విద్యావేత్తల, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఊరి బడిని కాపాడుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, యుటిఎఫ్ శ్రేణులు ఊరి బడి కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని జెకె ఎమ్ ఆర్ ఫౌండేషన్ తరపున నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం మండల బిజెపి అధ్యక్షుడు ఆశీరెడ్డి



**మోమిన్ పేట ఫిబ్రవరి 5 ( ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మన ప్రియతమ చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జేకేఎంఆర్ ఫౌండేషన్ తరపున గురువారం మోమిన్పేట్ మండలంలోని రాళ్లగుడుపల్లి మరియు లచ్చునాయక్ తాండ గ్రామ పాఠశాలలో చదువుకున్నటువంటి ఒక నిరుపేద విద్యార్థినికి మెగావత్ పల్లవి మెగా వత్ సంజన వర్త్య మహాలక్ష్మి లకు ఆర్థిక సహాయం 2500 రూపాయలు చెక్కులు మోమిన్ పేట్ మండల భారతీయ జనతా పార్టీ మండల పార్టీ ఆశి రెడ్డిచేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో లచ్చానాయక్ తాండ సర్పంచ్ చవాన్ లక్ష్మి రాజు ఉప సర్పంచ్ చరణ్ లక్ష్మి ప్రధానోపాధ్యాయులు రాళ్లగుడపల్లి సర్పంచ్ వర్త్య మహిపాల్ జగదీష్ టి వెంకటేష్ నారాయణ బోయిని అంజయ్య ఎం రాజు ఎం సాయి పాల్గొనడం జరిగినది భారత్ మాతాకీ జై కొండా విశ్వేశ్వర్ రెడ్డి సర్ నాయకత్వం వర్ధిల్లాలి

# అసోంలో డోనర్ ప్రాజెక్టుల పురోగతి భేష్

హైదరాబాద్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో 10 వేల మంది ఉల్ఫా తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిశారు.అభివృద్ధి, మౌలిక సదుపాయాల్లోనూ పురోగతినరేంద్రమోదీ ప్రభుత్వ ప్రోత్సాహంవల్లే ఇదంతా సాధ్యమైందన్న అసోం అధికారులు.క్రైం రేట్ తగ్గడంతోపాటు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం జరిగిందని వెల్లడిగౌహతిలోని కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్.నేడు అసోంలోని దిమాహోసావో జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటించనున్న బండి సంజయ్.అస్సాం రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, ప్రాయోజిత సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు వేగవంతంగా కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో గత ఐదేళ్లలో అస్సాంలో తీవ్రవాద ప్రాబల్యం పూర్తిగా తగ్గిందని, దాదాపు 10 వేల మంది ఉల్ఫా తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసిపోయారని చెప్పారు. లొంగిపోయిన వారికి అందిస్తున్న సహాయ పునరావాస కారక్రమాలపై పోలీసులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు, పెట్టుబడుల వివరాలపైనా కేంద్ర మంత్రి ఆరా తీశారు. గత ఐదేళ్లలో ఒక్క చిన్న ఫిర్యాదు కూడా లేకుండా ఏకంగా 1 లక్షా 51 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అజయ్ తివారీ వెల్లడించారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, ఇప్పటి వరకు దాదాపు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం జరిగిందన్నారు. ఒక్క సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటుతోనే 27 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు వచ్చాయన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏటా వృద్ధి రేటు పెరుగుతోందని, అదే సమయంలో క్రైం రేటు తగ్గుతోందని, కేంద్రం నూతనంగా అమలు చేస్తున్న క్రిమినల్ చట్టాల అమలులతోనూ ముందంజలో ఉన్నట్లు వివరించారు. మైనింగ్ రంగంలో చేపట్టిన సంస్కరణలతో దేశంలో అసోం నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. గతంతో పోలిస్తే ప్రభుత్వ సిబ్బంది పనితీరులోనూ ఎంతో మార్పు వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలవల్లే అస్సాం రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాల్లో గణనీయమైన పురోగతి కన్పిస్తోందన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు అస్సాం రాష్ట్ర రాజధానిలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర అతిథి గ్రుహంలో సమీక్ష నిర్వహించారు రాష్ట్రంలోని దిమా హసావో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. తొలుత అసోంలో కేంద్ర నిధులతో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై రెండు గంటలకుపైగా సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అజయ్ తివారీ, డీజీపీ హర్మీత్ సింగ్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ సందార్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులను ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కేటాయించడంతోపాటు ఆయా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండటంతో ఈశాన్య రాష్ట్రాల్లోని ప్రజల జీవన ప్రమాణాలు ఎంతో మెరుగయ్యాయని తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఒక ఉద్యమంలా కొనసాగాలి.

**కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి.**
**కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు 37 కెమెరాల ప్రారంభం. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధి నందు 250 కెమెరాలతో నిఘా**
**ఒక కెమెరా వందమంది పోలీసులతో సమానం.**
**నేరాలు, దొంగతనాలు జరగకుండా 24 గంటల పర్యవేక్షణ.**
**37 కెమెరాలను అందించిన ఆదిలాబాద్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాల ఏర్పాటు ఒక ఉద్యమంలో కొనసాగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. ఈరోజు ఆదిలాబాద్ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా అందజేసిన 37 (21 నూతన + 16 రిపేర్ చేసిన కెమెరాలను) కెమెరాలను జిల్లా ఎస్పీ అధికారులు డాక్టర్ల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఒక కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా విధులను నిర్వర్తిస్తుందని, 24 గంటలు పర్యవేక్షణతో దొంగతనాలను నేరాలను, ఘోరాలను అరికట్టవచ్చని, ఒకవేళ జరిగిన వాటిని ఛేదించవచ్చని ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టణంలో నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు తమ వార్డులలో కనీసం 10 కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా, అదే విధంగా గ్రామాలలో ఎన్నికైన నూతన సర్పంచులు తమ గ్రామాలలో కెమెరాలను ఏర్పాటు చేసుకొని నేరాలను జరగకుండా అడ్డుకోవడానికి, ఒకవేళ జరిగిన నేరాలలో నిందితులను పట్టుకోవడంలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పట్టణంలో ప్రస్తుతం 250 కెమెరాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ముగ్గురు సిబ్బందితో 24 గంటలు పర్యవేక్షణతో కొనసాగుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను బస్టాండ్ నందు, రైల్వే స్టేషన్ నందు, మహాలక్ష్మి వాడ, రిమ్స్ ప్రాంగణాల నందు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. వ్యాపార సంస్థల సంఘాలు, ఇతర సంఘాలు సిసిటివి కెమెరాల ఏర్పాటుకు జిల్లా పోలీసులతో సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న మొత్తం సీసీటీవీ కెమెరాలను హైదరాబాద్లోని కమాండ్ కంట్రోల్స్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరిగిందని, సీసీటీవీ కెమెరాలు ప్రజల రక్షణ, భద్రత, బాధ్యతలను చేసే పోలీసులకు ఎంతగానో ఉపయోగపడతాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ఐఎంఏ అధ్యక్షుడు వెంకటరెడ్డి, డాక్టర్లు, రిమ్స్ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా గణన ప్రక్రియ ముగింపు శిక్షణా కార్యక్రమనీలో పాల్గొన్న జనగణన డైరెక్టర్ కె.నివాస్, , జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**జన గణన కార్యక్రమం దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైనది: జనగణన డైరెక్టర్ కె.నివాస్**
**జనగణన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహించి విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి డా.ఎస్.వెంకటేశ్వర్**

తిరుపతి, మార్చి 05 : భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16 వ జన గణన కార్యక్రమం దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన ప్రక్రియని, ప్రతి ఒక్క వ్యక్తిని ఖచ్చితంగా లెక్కించడం అవసరమని జనగణన డైరెక్టర్ కె.నివాస్ ఐఏఎస్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక ఎస్ వి యూనివర్సిటీ లోని ప్రకాశం భవన్ లో ఏర్పాటు చేసిన మొదటి దశ ‘గృహాల జాబితా మరియు గృహ వసతుల గణన’ శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో జనగణన డైరెక్టర్ కె.నివాస్ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగణన డైరెక్టర్ మాట్లాడుతూ....జనగణన కార్యక్రమం దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ప్రతి ఒక్క వ్యక్తిని ఖచ్చితంగా లెక్కించడం అవసరమన్నారు. జన గణన ద్వారా సేకరించే ప్రతి సమాచారం దేశం, రాష్ట్రం, జిల్లా మరియు గ్రామ అభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యమైనదని పేర్కొన్నారు. ఒక రాష్ట్రం లేదా దేశం అభివృద్ధిని అంచనా వేయడానికి ప్రపంచవ్యాప్తంగా అత్యంత విశ్వసనీయమైన ఆధారం జనగణన మాత్రమే అని తెలిపారు. అక్షరాస్యత రేటు, లింగ నిష్పత్తి, జనాభా సంఖ్య వంటి కీలక అంశాలు అన్నీ జన గణన ఆధారంగానే నిర్ణయించబడతాయని ప్రతి ఎన్యూమరేటర్ సేకరించే సమాచారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు.జనగణన ప్రక్రియ 1872 సంవత్సరం నుంచి కొనసాగుతుండగా ఇప్పటి వరకు అనేక సార్లు నిర్వహించబడిందని, ప్రతి దశలోనూ దేశ ప్రణాళికలు రూపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆర్థిక నిధుల కేటాయింపులో కూడా జనాభా ఒక ప్రధాన ప్రమాణంగా ఉండటంతో ప్రతి వ్యక్తిని లెక్కించడం చాలా ముఖ్యమని వివరించారు. ఎన్యూమరేటర్లు కొంతమంది వ్యక్తులను లెక్కించకుండా వదిలేస్తే అది పెద్ద మొత్తంలో జనాభా తగ్గినట్లుగా నమోదవుతుందని దీని ప్రభావంగా రాష్ట్రానికి రావాల్సిన వేల కోట్ల రూపాయల నిధులు తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈసారి జన గణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతుందని, అందువల్ల గతంలోలాగా ఫలితాలు రావడానికి ఎక్కువ సమయం పట్టదని, సాధారణంగా ఏడాది పట్టే ప్రక్రియ ఇప్పుడు డిజిటల్ విధానంలో సుమారు ఆరు నెలల్లోనే పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. కుల గణన (కాస్ట్ సెన్సస్) కూడా నిర్వహించబడనున్నందున అది సామాజిక న్యాయం సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గం యొక్క నిజమైన జనాభా వివరాలు తెలిసినప్పుడే సరైన ప్రాతినిధ్యం మరియు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం సాధ్యమవుతుందని వివరించారు. జన గణన కార్యక్రమాన్ని ప్రతి ఎన్యూమరేటర్ బాధ్యతగా తీసుకొని, ప్రతి ఒక వ్యక్తిని ఖచ్చితంగా లెక్కించాలన్నారు. ఈ ప్రక్రియను నిజమైన “నేషన్ బిల్డింగ్ ఎక్సర్సైజ్” గా భావించి అందరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ? జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గత మూడు రోజులుగా జనగణన కార్యక్రమంపై ఎంతో శ్రద్ధగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, ట్రైనింగ్తో పాటు హ్యాండ్స్-ఆన్ సెషన్స్ కూడా చిన్న చిన్న గ్రూపులుగా నిర్వహించడం జరిగిందన్నారు. మన జిల్లాను ప్రత్యేకంగా ఎంపిక చేసి ఈ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఈ జన గణన ఆపరేషన్కు ఎంత ప్రాముఖ్యత కలదో మనందరికీ స్పష్టంగా తెలుస్తోందన్నారు. చట్టబద్ధమైన ఈ జనగణన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకని అత్యంత నిబద్ధతతో నిర్వహించాలని, ముఖ్యంగా చార్జ్ ఆఫీసర్స్ పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. క్షేత్ర స్థాయిలో వచ్చే సందేహాలను చార్జ్ ఆఫీసర్స్ ముందుగా పరిష్కరించేలా సబ్జెక్ట్పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి చిన్న సమస్యకైనా ఉన్నతాధికారులను సంప్రదించాల్సిన అవసరం లేకుండాస్వయంగా ఎన్యూమరేటర్లకు మార్గనిర్దేశనం చేయగలిగేలా ఉండాలన్నారు. జన గణన కార్యక్రమం ప్రారంభానికి ఇప్పుడు చాలా తక్కువ సమయం మాత్రమే ఉందని ఏప్రిల్ 16 నుండి సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రారంభమవుతుందని , మే 1 నుండి హౌస్ లిస్టింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని అందువల్ల అందించే మెటీరియల్ను పూర్తిగా అధ్యయనం చేసి, ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైజర్స్కు చార్జ్ ఆఫీసర్లలు సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. జన గణన సమయంలో ముఖ్యమైన అంశం ప్రజల నమ్మకమని ప్రతి ఇంటి వద్దకు వెళ్లే సమయంలో వారు చెప్పే సమాచారాన్ని గౌరవంగా స్వీకరించాలని వారి వ్యక్తిగత వివరాలు ఎటువంటి ఇతర ప్రయోజనాలకు ఉపయోగించబడవని వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారు చెప్పిన సమాచారాన్ని నిజాయితీగా నమోదు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖుల సహకారం కూడా తీసుకుంటే మంచి డేటా సేకరించడం సులభం అవుతుందన్నారు. జన గణన చేపట్టనున్న ప్రాంతాలలో ముందుగానే సమాచారం ఇవ్వాలని వాట్సాప్ గ్రూపులు వంటి ఆధునిక కమ్యూనికేషన్ మార్గాలను ఉపయోగించి, ఏ రోజు మరియు ఏ సమయానికి మీరు వారి ప్రాంతానికి వస్తున్నారో ముందుగా తెలియజేస్తే ప్రజలు అందుబాటులో ఉంటారని తద్వారా ప్రతి వ్యక్తిని జనగణనలో నమోదు చేయవచ్చన్నారు. ఎన్యూమరేటర్ లు మరియు సూపర్వైజర్ లు క్షేత్ర స్థాయిలో చేసే పనిని చార్జ్ ఆఫీసర్లు సమర్థవంతంగా పర్యవేక్షించాలని, వారిపై అనవసర ఒత్తిడి లేకుండా, సానుకూలంగా ప్రోత్సహిస్తూ పనిచేయిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమానికి తగిన రీతిలో పారితోషికం మరియు ఇతర సదుపాయాలు కల్పిస్తోందని, ఇది అందరికీ ఒక ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. జన గణన చేపట్టే ముందు మొదటగా హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ కార్యకలాపాలపై పూర్తి దృష్టి పెట్టాలని తర్వాతి దశలో జరిగే పాపులేషన్ ఎన్యూమరేషన్కు ఇంకా సమయం ఉందన్నారు. ఈ ట్రైనింగ్ నిర్వహణ ద్వారా మీరు అందరూ జన గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలరనే నమ్మకం ఏర్పడిందని తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పూర్తిగా సమన్వయంతో, ఎటువంటి తప్పులు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని ఆశిస్తున్నానన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

# పురపాలక సంఘాలలో ౹౹ రోజుల కార్యాచరణ ప్రణాళిక

కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి

ప్రతిజ్ఞ

...............అనే నేను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మార్చి 6, 2026 నుండి మార్చి 15, 2026 వరకు పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి మునిసిపాలిటీ చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని మరియు మనసా, వాచా, కర్మణా నా వంతుగా మునిసిపాలిటీ యొక్క అభివృద్ధికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక (99 Day Action Plan)పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సమావేశంలో ACLB మధుమోహన్, ఆర్డీఓ వీణ, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా పంచాయతీ అధికారి (DPO), జడ్పీ సీఈఓ, dwo, ఐడీఓసీ నుండి అన్ని ఎంఎస్వోలు, డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు ఎంసీలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ, సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గుర్తించిన పది ప్రధాన అంశాలలో "అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పర్యావరణ పరిశుభ్రత , ఫైల్ క్లియరెన్స్" కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ ద్వారా ప్రత్యేకంగా చేపట్టాలని పేర్కొన్నారు.

మార్చి 6 నుండి మార్చి 15 వరకు ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేకంగా నిర్వహించనున్న నేపథ్యం లో మొదటి రోజు మున్సిపాలిటీల పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, లాంఛనంగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. అలాగే మున్సిపల్ స్థాయిలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రముఖులు , ప్రజల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడం, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలు , రోజువారీ కార్యక్రమాలను వివరించడం, ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అధికారులు , ప్రజలందరూ ఈ కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు.

మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.

ల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మార్చి 6 నుండి మార్చి 15, 2026 వరకు ఏకకాలంలో

పరిశుభ్రత డ్రైవ్

పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని

ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం,

మున్సిపల్ కమిషనర్లు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

శిక్షణా కార్యక్రమం

99 రోజుల కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానంపై అవగాహన కల్పించేందుకు:

మార్చి 12, 2026న జిల్లాలో శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని,

ఇందులో ముఖ్యంగా

కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులు

సర్పంచ్‌లు,

చైర్‌పర్సన్‌లు, వార్డు మెంబర్లు పాల్గొనాలని,

ఈ శిక్షణలో ప్రభుత్వ పథకాలు , ప్రజా పాలన -- ప్రగతి ప్రాణిక కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి: జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో అమలవుతున్న '99 రోజుల ప్రత్యేక ప్రణాళిక' క్షేత్రస్థాయి అమలును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామునే స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న కలెక్టర్, విద్యార్థులతో కలిసి ఉదయపు అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని మెస్ నిర్వహణను పరిశీలించి, విద్యార్థులకు వడ్డిస్తున్న అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. రిజిస్టర్లు, స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి, వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం ఉపాధ్యాయులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా, సమయపాలన పాటించకపోయినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందాలని, అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ



చేస్తూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని ఆదేశించారు.

# రామిరెడ్డి మండలం గొల్లపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి రామిరెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు మెరుగు లక్ష్మీ, రాజయ్యలు నిర్మించుకుంటున్న ఇంటి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, నిర్మాణం పనులు నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేయాలని, ఉగాది లోగా ప్రారంభోత్సవం నకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు.

అనంతరం గొల్లపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థులకు రాగి జావా అందిస్తున్నారా అని ఆరా తీశారు.

విద్యార్థులకు పోషకాహారం అందేలా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల పై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం , విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందించి అవసరమైన సూచనలు ఇచ్చారు.

అనంతరం విద్యార్థులతో లెక్కలు చేయించి, ఇంగ్లీష్ పాఠాలను చదివించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని మంచి ప్రతిభ కనబర్చినందుకు కలెక్టర్ వారిని అభినందించారు.

విద్యార్థులు పాఠాలను బాగా అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలను మరింతగా పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, తహసిల్దార్,ౢాణ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా జిల్లాకు ఫైజాన్ అహ్మద్ చేసిన సేవలు మరువలేనివి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి: జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా ఫైజాన్ అహ్మద్ చేసిన సేవలు మరువలేని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పనిచేసి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు అదనపు కలెక్టర్ గా బదిలీపై వెళ్లిన ఫైజాన్ అహ్మద్ కు, గురువారం రాత్రి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఏ ఉద్యోగికి అయినా బదిలీ ప్రక్రియ సర్వసాధారణమని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా ఫైజాన్ అహ్మద్ అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ముఖ్యంగా స్థానిక సంస్థల బలోపేతానికి, పల్లె, పట్టణ ప్రగతి, ఎన్నికల నిర్వహణ, పలు విభాగాలకు నోడల్ అధికారిగా, నిర్మల్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా, ప్రభుత్వ పథకాల అమలు, తదితర కార్యక్రమాల అమలులో ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించే తత్వం ఆయన సొంతమని కలెక్టర్ ప్రశంసించారు. బదిలీపై వెళ్లిన జిల్లాలో కూడా అదే స్ఫూర్తితో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇన్ చార్జి మాతా శిశు సంక్షేమ శాఖ అధికారిగా, శాఖకు మంచి సేవలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.





నిర్మల్ జిల్లాలో పని చేయడం సంతృప్తినిచ్చింది:

-ఫైజాన్ అహ్మద్.

ఈ కార్యక్రమంలో భాగంగా బదిలీపై వెళ్లిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ,

నిర్మల్ జిల్లాలో పనిచేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, జిల్లా అభివృద్ధిలో భాగస్వామిని కావడం సంతోషంగా ఉందని తెలిపారు. విధుల నిర్వహణలో తనకు పూర్తి సహకారం అందించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు, సిబ్బందికి అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది మాట్లాడుతూ, ఉద్యోగ నిర్వహణలో అదనపు కలెక్టర్ అందించిన ప్రోత్సాహకం, ఆయనతో ఉన్న అనుబంధం గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, పలువురు అధికారులు బదిలీపై వెళ్లిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ దంపతులను పూలమాల, శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డిఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' పై మండల, జిల్లా స్థాయి అధికారులకు ఆయన ప్రత్యేక అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును మెరుగుపరచడం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల క్రోడీకరణ, అర్హుల ఎంపికలో పారదర్శకతతో నిర్వహించాలన్నారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించాలనీ, మండల, జిల్లా స్థాయి అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేసి, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాలనీ, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



అంతకుముందు జిల్లాలో జరిగిన అభివృద్ధి పనుల పురోగతిని విభాగాల వారీగా సమీక్షించారు.

ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, జెడ్పి సీఈవో రవీందర్, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన

### ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష

### ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ.. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఆదిలాబాద్, మార్చి 5: పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం (మార్చి 6) ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు నెరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా స్పెషలిస్ట్ క్యాంపును ఆయన ప్రారంభిస్తారు. అనంతరం 11 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే సన్నాహక సమావేశంలో పాల్గొంటారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

నిర్మల్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో ఆయా జిల్లాల ఐడీఓసీల నుంచి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహిస్తారు. ఈ సందర్భంగా 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు.

పర్యటన వివరాలు:


మధ్యాహ్నం 1:55 గంటలకు: ఆదిలాబాద్ మహాలక్ష్మివాడలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 2:30 గంటలకు: సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో అదనపు డార్మిటరీ భవనాన్ని ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం 3:30 గంటలకు: బేల మండలం ధోప్తాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి హాజరవుతారు.

## రైతుబంధు ఎప్పుడు వేస్తారు సారు

## యాసంగి సీజన్ ముగిసేందుకు ఇంకా 25 రోజులే ఉంది




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 05 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** కాంగ్రెస్ ప్రజాపాలన పాలిస్తున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెండున్నర ఏళ్లు పైబడి పరిపాలన సాగిస్తున్న, ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానాలు, మహిళలకు ఉచిత బస్సు, దళితులకు 200, యూనిట్ల వరకు కరెంట్ బిల్లు, రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ, ఇవి తప్ప, 500,రూ నెలకి గ్యాస్ సిలిండర్ లేదు, రైతుబంధు లేదు, ఒంటరి మహిళకు 2500,రూపాయలు లేవు, గ్రామాలలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది, ఆ రోడ్లపై ప్రయాణించాలంటే అనంత లోకాలకే, ఈ రోడ్లపై ప్రయాణించాలంటే జంకుతున్న జనం, రైతుబంధు వేయక, గ్రామాలలో రోడ్లు బాగు చేయక, మాది కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వమని చెప్పుకోవటం, విడ్డూరమని, నియోజకవర్గంలోని ప్రజలు మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గ్యాస్ సబ్సిడీ ఇచ్చి, రైతుబంధువేసి, గ్రామాలలో రోడ్లను బాగు చేసి, అప్పుడు గర్వంగా మాది ప్రజాపాలన ప్రభుత్వం అని చెప్పుకోవచ్చు, కానీ ఇవేమీ చేయకుండా గొప్పలు చెప్పుకోవడం చాలా బాధాకరమని, ఇప్పటికైనా వీటన్నిటిని పూర్తి చేసి, ముఖ్యంగా గ్రామాలలో రోడ్లు వేసి, రైతుబంధువేసి సబ్సిడీ గ్యాస్ సిలిండర్ రూ,500 ఇచ్చి, మమ్ములను ఆదుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు ముఖ్యమంత్రికి, తమ ఆవేదన వెళ్లగకుతూ, విన్నవించుకుంటున్నారు......

# యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ ని కలిసిన నూతన సర్పంచ్ కొండం ఉపేందర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి** మార్చి 5 యాదగిరిగుట్ట మండలంలో కాచారం గ్రామం నూతన సర్పంచ్ కొండం ఉపేందర్ రెడ్డి ఈరోజు యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ ని కలిసి గత కొన్ని రోజులుగా మా కాచారంగ్రామానికి ఆర్టీసీ బస్సు యాదగిరిగుట్ట నుండి కాచారం వయ సిద్దిపేట వెళ్లే బస్సు గత మూడు నాలుగు రోజుల నుండి మా గ్రామానికి బస్సు రావడం లేదని మేనేజ్ దృష్టికి తీసుకెళ్లి మా గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు గతంలో బస్సు వచ్చిన యాదగిరిగుట్ట నుండి కాచారం వయ సిద్దిపేట వెళ్లే బస్సును పునరుద్ధరించాలని మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని తెలిపినారు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి 9 తారీకు నుండి మీ గ్రామానికి గతంలో వచ్చిన మాదిరిగా మళ్లీ మీ గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్ధిస్తామని తెలిపినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వర్గం నరహరి మాజీ సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ ఇప్ప రాజయ్య గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్, పెన్నులు,స్కేల్స్,పంపిణీ

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని ద్వారక ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నర్సాపూర్ గ్రామానికి చెందిన వంగ శంకర్ మల్లవ్వ కుమారుడు ఎంగ్జామ్ విష్ణువర్ధన్ సబ్ ఇన్స్పెక్టర్ అదిలాబాదు రూరల్ వారు పిల్లలకు భవిష్యత్తు గురించి వారి యొక్క అంబిషన్ ఎలా ఉండాలని మోటివేషన్ చేసి 33 మంది విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన ఎగ్జామ్స్ ప్యాడ్,పెన్స్ స్కేల్స్,పెన్సిల్, మొదలైన వస్తువులు అందజేశారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చిన్న నరసయ్య,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సి ఆర్ పి సురేందర్ తదితరులు పాల్గొన్నారు



# పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరికి బాధ్యత

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 05 :** పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ప్రాంతంలో గల 32వ డివిజన్ లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్ డిప్యూటీ మేయర్ చల్లా రమ్య లతో కలిసి మంచిర్యాల శుభ్రత-ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పారిశుధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని,పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ



కార్యక్రమం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందని,వచ్చే 99 రోజులలో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,పారిశుధ్య మాత్రమే కాకుండా ఆ ఏ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న జనన,మరణ,భవన నిర్మాణ,ఇతర ధ్రువపత్రాలకు సంబంధించి ఫైళ్ళ క్లియరెన్స్ కొరకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అధికారులు,సిబ్బంది ప్రజాప్రతినిధులను,ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని తెలిపారు.పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటింటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని,ఉపయోగకరమైన చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహాలు, పరిశ్రమలు,మార్కెట్ ప్రాంతాలలో చెత్తను రోడ్డుపై, మురుగు కాలువలలో వేసినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రోడ్లు,మురుగు కాలువలు శుభ్రం చేయడం, వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లయితే కార్యక్రమం విజయవంతం అవుతుందని,ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ...శుభ్రత కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని,మున్సిపల్,విద్యుత్, త్రాగునీరు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముందు రోజు డివిజన్లో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మంచిర్యాల పట్టణంలోని ఫంక్షన్ హాల్లు,హాస్పిటల్ లు, వ్యాపార సముదాయాలు, మద్యం దుకాణాల నిర్వాహకులు శుభ్రత విషయంలో నిబంధనలు పాటించాలని,ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.నస్పూర్ మండలం తీగల్ పహాడ్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్ రావు,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరావు దేశ్ పాండే,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి త్రైమాసిక పరిశీలనలో భాగంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

## గృహ ప్రవేశానికి సిద్దం చేయాలి,కలెక్టర్ గరిమ అగ్రవాల్

## సిరిసిల్లలో పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి – 5 ( ప్రజాబలం ప్రతినిధి )**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డులో ఎలిగేటి రూపిక, కొండబత్తిని పండరి, కొయ్యాడ మానస ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటుండగా,
కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గృహ ప్రవేశానికి సిద్దం చేయాలని సూచించారు. హౌసింగ్. మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.సమావేశంలో హౌసింగ్ పీడీ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు.పరిశీలనలో తహసీల్దార్ మహేష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

# న్యాయ నిర్మాణ్ భవన్ కు శంకుస్థాపన

## అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు




**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చ్– 5 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవన సముదాయానికి శ్రీకారం జరగనుంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకోనున్న న్యాయస్థాన భవనానికి ఈ నెల 7 వ తేదీ శని వారం ఉదయం 10 గం.లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ వెల్లడించారు.రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాం జి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. వీరితోపాటు జస్టిస్ పి శ్యామ్ కోసి, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ జె శ్రీనివాస్ రావు, జస్టిస్ నందికొండ నర్సింగరావు తదితరులు హాజరవుతున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలో అధికార అనధికార ప్రముఖులు న్యాయవాదులు న్యాయస్థానం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు

# ఆడబిడ్డల పెళ్లిలకు వివాహ కానుక అందజేసిన

## బిర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత







**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 5** యాదగిరిగుట్ట పట్టణంలో బిర్లా నిలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బిర్లా అనిత ఈరోజు బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో ఆడబిడ్డల పెళ్లిల వివాహ కానుకలను ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన గర్దాసు రమ్య క్రాంతి కుమార్ దంపతుల కూతురు వివాహానికి వివాహ కానుక యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన ఆలకుంట్ల లక్ష్మి యాదగిరి దంపతుల కూతురు వివాహానికి వివాహ కానుక మోటకొండూరు మండలం అమనబోలు గ్రామానికి చెందిన వంగ లలిత రమేష్ దంపతుల కూతురు వివాహానికి ఆలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాల లో పలు గ్రామాలకు చెందిన ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆడబిడ్డ పెళ్లి కానుక వారి వారి కి అందజేస్తూ ఈ సందర్భంగా బీర్ల అనిత మాట్లాడుతూ బిర్లా ఫౌండేష వారి సౌజన్యంతో అవసరమైన కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తామని ఆమె తెలియజేశారు

# జై కే ఏం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యర్థులకు చేక్ ల పంపిణి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చు5(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల పరిధిలోచేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా జె కె ఎమ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు.2500. రూపాయల స్కాలర్షిప్ చెక్కులు వివిధ గ్రామ లొ సర్పంచ్ ల ద్వారా చెక్ ల పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో. బిజెపి మండల అధ్యక్షులు. పి రామేశ్వర్ రెడ్డి. కెవిఆర్ ట్రస్ట్ కోఆర్డినేటర్. శేఖర్ బక్క రెడ్డి,జైపాల్, మలేష్, నరేష్, వినయ్, సుభాష్ మరియు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం మర్పల్లి విద్యాధికారి బి అశోక్,




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 5(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి ఎంఈఓ అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు అని మర్పల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి విద్యార్థులకు అధ్యాపకులుతో నాణ్యమైన విద్యను అందించాలని కృషి చేస్తానని ఎంఈఓ అశోక్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వము యొక్క లక్ష్యం ప్రభుత్వ పాఠశాలలో మంచి రఫీదు పొందిన ఉపాధ్యాయులుఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మధ్యమంలో విద్యను అందించడం జరుగుతుంది . కాబట్టి తల్లిదండ్రులు అందరు గమనించి మీ యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ఆ యొక్క విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని అదేవిధంగా ప్రతి పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులతో మాట్లాడి వారికి మంచి విద్యను బోధించాలని ఉపాధ్యాయులతో చెప్పడం జరుగుతుంది ప్రభుత్వ పాఠశాలలో ఆర్థికంగా వెనుకబడిన వారి యొక్క పిల్లలే ప్రభుత్వ పాఠశాలలో చదువుతారు కాబట్టి వారికి మంచి నాణ్యమైన విద్యను అందించాలన్నదే మా యొక్క లక్ష్యం నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కాయ కష్టం చేస్తూ మీ యొక్క పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపడం అక్కడ మీరు చాలా ఫీజులు కట్టడం మరి అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలతో పోల్చుకుంటే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధించుటకు మంచి తర్ఫీదు పొందినటువంటి ఉపాధ్యాయులు మన ప్రభుత్వ బడుల్లో పనిచేస్తున్నారు కాబట్టి మీ యొక్క పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించినట్టయితే వారిని భావితరాల కు ఉపయోగపడే విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత మాదని చెప్పుతూ మీ యొక్క పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకు మీ యొక్క పిల్లలను పంపించాలని విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల అందరికీ మనవి చేస్తున్నాము ప్రెస్ మీట్ కార్యక్రమంలో విద్యాధికారి బి అశోక్ సిబ్బంది పాల్గొన్నారు

# మోమిన్ పేట్ విద్యాధికారిని ఘనంగా సన్మానం




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 5 (ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:** మోమిన్ పేట్ విద్యాధికారి నర్సింహులు ను ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు విధి నిర్వహణలో మంచి నైపుణ్యం గలవారు ఎక్కడ విధులు నిర్వహించిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి అని చెబుతూ ఉండేవారు విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు అభినయ సంబంధాలు ఉండాలి అని తెలిపారు నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని లక్ష్యసాధనతో విద్యాభ్యాసం కొనసాగించాలని విద్యార్థులకు ఉపాధ్యాయులుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా విద్యార్థులకు అందించేందుకు మా వంతు కృషి చేస్తామని విద్యాధికారి తెలిపారు మోమిన్ పెట్ విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న నరసింహులు సార్ ని పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న నర్సింలు, సిఆర్పి మల్లేశం, ఉపాధ్యాయులు మహమ్మద్,మై బల్లి మిత్రులు పంచలింగాల్ అంజన్న ఘనంగా శాలువాతో సన్మానించి మంచి మనసున్న నర్సింలు సార్ కి స్వీట్ తినిపించడం జరిగింది అని తెలిపారు

# సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆఫీసు ముందు బైక్ దొంగతనం చేయబడింది



**ఆంబోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 04 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** సాక్షాత్తు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోని ఎస్పీ ఆఫీసు ముందు పార్క్ చేసి ఉంచిన బైకులు, గుర్తు తెలియని వ్యక్తులు, ఫిబ్రవరి 23 తారీకున ఈ బైక్ మీద కూర్చున్న వ్యక్తి, ఈ బైకును దొంగతనం చేశాడు, బైకు మరియు సెల్ ఫోన్, మరియు డబ్బులు బైకు లోపల ఉన్నాయి, ఈ బైకు మన సంగారెడ్డి జిల్లా, ఎస్పీ ఆఫీసు ముందు దొంగతనం చేయబడింది, సిసి ఫుటేజ్ ఆధారంగా ఈ ఫోటోలోని వ్యక్తి బైకును దొంగతనం దొంగిలించబడింది, ఈ ఫోటోలోని వ్యక్తి ఆచూకీ తెలిపినవారికి, తగిన పారితోషికం ఉంటుంది, ఈ వ్యక్తి ఆచూకీ లభిస్తే, ఈ క్రింది నెంబర్లకు కాల్ చేయగలరని కోరుచున్నాము, 8885177095. 9490419817.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com